News Daily
ఎడిటర్ : B. ఉపేందర్
cknews7484@gmail.com
Visit in : www.cknewstv.in

# CK NEWS చంద్రకాంత్

తెలుగు దినపత్రిక

Website cknewstv.in

సంపుటి : 02 | సంచిక :48 | ఖమ్మం | శుక్రవారం, ఏప్రిల్ 5, 2024 | CK NEWS | పేజీలు : 08

Hyderabad, Karimnagar, Khammam, Nalgonda, Nizamabad, Warangal, Mahabubnagar. Rangareddy, Medak, Adilabad

# కవిత బెయిల్ పిటిషన్‌పై తీర్పు రిజర్వ్

## ఏప్రిల్ 8న ఉదయం10.30కి జడ్జిమెంట్

- రౌస్ అవెన్యూ కోర్టులో ముగిసిన వాదనలు
- కవిత తరఫున వాదనలు వినిపించిన న్యాయవాది అభిషేక్ సింఘ్వీ
- సోమవారం తీర్పు వెలువరించనున్నట్లు తెలిపిన న్యాయమూర్తి

సీకే న్యూస్ హైదరాబాద్ : లిక్కర్ స్కాం కేసులో అరెస్టైన బీఆర్ఎస్ ఎమ్మెల్సీ కవిత మధ్యంతర బెయిల్ పిటిషన్‌పై రౌస్ అవెన్యూ కోర్టు తీర్పు రిజర్వ్ చేసింది. ఏప్రిల్ 08వ తేదీ సోమవారం రోజున తీర్పు వెల్లడిస్తామని తెలిపింది. ఉదయం 10.30 గంటలకు తీర్పు వెలువరించనున్నట్టు జడ్జి కావేరి భవేజ తెలిపారు. ఏప్రిల్ 20న రెగ్యులర్ బెయిల్ పై వాదనలు వింటామని తెలిపారు. కవిత తరఫున సీనియర్ లాయర్ అభిషేక్ మను సింఘ్వీ, ఈడీ తరఫున జోహెబ్ హొస్సేన్ వాదనలు వినిపించారు.

తన చిన్న కుమారుడికి పరీక్షలు ఉన్నందున బెయిల్ ఇవ్వాలని కవిత కోర్టును కోరారు. కుమారుడికి పరీక్షలు ఉన్నాయని ఎమ్మెల్సీ కవిత బెయిల్ అడగడం మానవతా కోణంలోకి రాదని ఈడీ కోర్టులో వాదించింది. కవిత కుమారుడిని చూసుకునేందుకు కుటుంబంలో చాలా మంది ఉన్నారు. ఇప్పటికే కొన్ని పరీక్షలు అయిపోయాయని పేర్కొంది. కవితకు బెయిల్ ఇస్తే సాక్షాలను ప్రభావితం చేస్తారని వాదించారు.

లిక్కర్ కేసును ప్లాన్ చేసింది కవితేనని, అప్రూవర్‌గా మారిన వ్యక్తిని బెదిరించారని తెలిపారు. తాము అడిగిన ప్రశ్నలకు సమాధానం ఇవ్వలేదని, ఫోన్లలో డేటా డిలీట్ చేసి ఇచ్చారని పేర్కొన్నారు. కాగా, మహిళగా, చట్టసభ సభ్యురాలిగా కవితకు బెయిల్ ఇవ్వొచ్చని ఆమె న్యాయవాది వాదించారు. ఇరువైపులా వాదనలు ముగియడంతో కోర్టు తీర్పును రిజర్వ్ చేసింది. కాగా ఈ కేసులో గత నెల 15న కవితను ఈడీ అరెస్ట్ చేసింది.



## ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబం...

# బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి

- ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబం ప్రమేయం ఉందని ఆరోపణ
- ప్రయివేటు వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసి బెదిరించి డబ్బులు వసూలు చేశారన్న కిషన్ రెడ్డి
- బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలని కోరుతూ ఈసీని కలుస్తామని వెల్లడి
- కేసీఆర్‌పై కఠినమైన చర్యలు తీసుకోవాలన్న కిషన్ రెడ్డి



సీకే న్యూస్ హైదరాబాద్ : ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంపై కేంద్రమంత్రి, బీజేపీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షుడు కిషన్ రెడ్డి సంచలన వ్యాఖ్యలు చేశారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉందని తీవ్ర ఆరోపణలు చేశారు. ప్రయివేటు వ్యక్తుల ఫోన్లను ట్యాపింగ్ చేసి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. గురువారం ఆయన హైదరాబాద్‌లో మీడియా సమావేశంలో మాట్లాడుతూ... పోలీసుల విచారణలో ప్రముఖుల ఫోన్లు ట్యాప్ చేశారని తేలిందని పేర్కొన్నారు. దేశ భద్రతకు భంగం కలిగేలా ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం ఉందని మండిపడ్డారు. పారిశ్రామికవేత్తలు, వ్యాపారస్తులు,

వివరాలు 2లో..

# పదేళ్లు అధికారంలో ఉండి ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదంటారా?

- పదేళ్లు పాలించారు కాబట్టి ఈ వ్యవహారంలో వారికి బాధ్యత ఉంటుందని వ్యాఖ్య
- దేశ భద్రత కోసం, ఉగ్రవాదులను పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ చేస్తారన్న భట్టివిక్రమార్క
- ప్రతిపక్ష నేతలను నిర్వీర్యం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారా? అని ధ్వజం
- ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని ఆగ్రహం



వివరాలు 2లో..

# నన్ను కొనేంత దమ్ము బీజేపీకి లేదు..

సీకే న్యూస్ హైదరాబాద్ : ప్రధాని మోడీపై, ఎన్డీఏ ప్రభుత్వ విధివిధానాల మీద ప్రముఖ నటుడు ప్రకాష్ రాజ్ తరచూ తనదైన స్టైల్ లో సెటైర్లు వేస్తున్న సంగతి తెలిసిందే. అటు సోషల్ మీడియాలోనూ, ఇటు బహిరంగంగాను ప్రకాష్ రాజ్ బీజేపీపై ఘాటైన విమర్శలు చేస్తుంటాడు. అలాంటి ప్రకాష్ రాజ్ బీజేపీలో చేరనున్నాడంటూ ప్రచారం



వివరాలు 2లో..

# బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటయ్యాయి



- రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని విమర్శ
- కాంగ్రెస్ కాళేశ్వరం అంటుంటే... బీఆర్ఎస్ కృష్ణ నీళ్లంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తోందన్న బండి సంజయ్
- కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ అంటుంటే... బీఆర్ఎస్ నీళ్లు ఇవ్వడం లేదని అంటున్నారని విమర్శ

వివరాలు 2లో..

# రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణ స్వీకారం చేసిన సోనియాగాంధీ

- రాజస్థాన్ నుంచి రాజ్యసభకు ఎన్నికైన సోనియా
- మన్మోహన్ పదవీకాలం ముగియడంతో ఖాళీ అయిన రాజ్యసభ స్థానం
- సోనియాతో ప్రమాణం చేయించిన రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కర్



సీకే న్యూస్ హైదరాబాద్ : కాంగ్రెస్ పార్టీ అగ్ర నాయకురాలు సోనియాగాంధీ రాజ్యసభ సభ్యురాలిగా ప్రమాణస్వీకారం చేశారు. రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కర్ ఆమె చేత ప్రమాణం చేయించారు. ఇప్పటి వరకు లోక్ సభకు ప్రాతినిధ్యం వహించిన సోనియా... తొలిసారి రాజ్యసభలో అడుగుపెట్టారు. మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్ రాజ్యసభ పదవీకాలం ముగియడంతో ఆయన స్థానంలో సోనియా పోటీ చేశారు. నిన్నటితో మన్మోహన్ పదవీకాలం ముగిసింది. రాజస్థాన్ నుంచి సోనియా పోటీ చేశారు. సోనియాతో పాటు రాజ్యసభకు ఎన్నికైన 12 మంది ఈరోజు ప్రమాణస్వీకారం చేశారు. ప్రమాణ స్వీకారం చేసిన వారిలో రైల్వే మంత్రి అశ్విని వైష్ణవ్ కూడా ఉన్నారు. ఆయన ఒడిశా నుంచి రాజ్యసభకు ఎన్నికయ్యారు.

వివరాలు 2లో..

# అ అంటే అప్పులు, ఆ అంటే ఆవారా ఖర్చులు

## సీఎం జగన్ పై లోకేశ్ విమర్శలు

- నియంత జగన్ నవ్యాంధ్ర నెత్తిన నిప్పులు పోశారని విమర్శలు
- అప్పులు చేసి ఐదున్నర కోట్ల మంది భవిష్యత్తును తాకట్టు పెట్టాడని ఆగ్రహం
- జీతాలు, పెన్షన్లు కూడా ఇవ్వలేని పరిస్థితి అంటూ ట్వీట్



వివరాలు 2లో..

# టీడీపీ అధినేత చంద్రబాబుకు ఈసీ నోటీసులు

- మార్చి 31న ఎమ్మిగనూరు, మార్కాపురం, బాపట్ల సభల్లో పాల్గొన్న చంద్రబాబు
- సీఎం జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారంటూ సీఈవోకు వైసీపీ నేతల ఫిర్యాదు
- ముఖేశ్ కుమార్ మీనాను కలిసిన వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు

సీకే న్యూస్ హైదరాబాద్ : ఇటీవల టీడీపీ అధినేత చంద్రబాబు ఎమ్మిగనూరు, బాపట్ల, మార్కాపురం సభల్లో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ వైసీపీ నేతలు ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేశారు. చంద్రబాబు ఎన్నికల కోడ్ ను ఉల్లంఘిస్తూ ముఖ్యమంత్రి జగన్ పై తీవ్ర వ్యాఖ్యలు చేశారని ఆ ఫిర్యాదులో పేర్కొన్నారు. ఏపీ ప్రధాన ఎన్నికల అధికారి ముఖేశ్ కుమార్ మీనాను కలిసి వైసీపీ నేతలు లేళ్ల అప్పిరెడ్డి, మల్లాది విష్ణు ఈ మేరకు ఫిర్యాదు చేశారు. ఈ ఫిర్యాదులను పరిశీలించిన ఎన్నికల సంఘం నేడు చంద్రబాబుకు నోటీసులు జారీ

వివరాలు 2లో..



# ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్ కుటుంబం...

# బీఆర్ఎస్ గుర్తింపు రద్దు చేయాలి

- మొదటి పేజి తరువాయి

సమాజాంలోని ప్రముఖుల ఫోన్లను ట్యాప్ చేశారన్నారు. రాజకీయాలకు సంబంధం లేని వారి ఫోన్లను కూడా ట్యాప్ చేశారని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారంలో కేసీఆర్, ఆయన కుటుంబ సభ్యుల ప్రమేయం ఉన్నట్లుగా వెల్లడవుతోందన్నారు. ఇది చాలా తీవ్రమైన అంశమని, ఫలితాలు కూడా తీవ్రంగానే ఉంటాయని హెచ్చరించారు. రాజకీయ లబ్ధి పొందేందుకు ఫోన్ ట్యాపింగ్ చేశారన్నారు. ప్రతిపక్షాల ఫోన్లను ఇష్టారాజ్యంగా, అక్రమంగా ట్యాప్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్‌తో బీఆర్ఎస్ నాయకులు పెద్ద ఎత్తున డబ్బులు వసూలు చేశారని ఆరోపించారు. ఉప ఎన్నికల సమయంలోనూ మా అభ్యర్థులు, నా యకుల ఫోన్లను ట్యాపింగ్ చేశారన్నారు. ఫోన్ ట్యాపింగ్ నేపథ్యంలో బీఆర్ఎస్ పార్టీ గుర్తింపును

రద్దు చేయాలని కిషన్ రెడ్డి కోరారు. ఈ మేరకు తాము కేంద్ర ఎన్నికల సంఘానికి ఫిర్యాదు చేస్తామన్నారు. కేసీఆర్‌పై చట్టపరమైన చర్యలు తీసుకోవాలన్నారు. బీఆర్ఎస్ అధినేతపై కఠినమైన చర్యలు తీసుకోవాలన్నారు.

## హైదరాబాద్ లో వాహన తనిఖీలో పట్టుబడ్డ నకిలీ నోట్లు

- రూ.25 లక్షల విలువైన నోట్ల గుర్తింపు
- నలుగురు నిందితులను అరెస్టు చేసిన పోలీసులు
- మహారాష్ట్ర నుంచి నగరానికి తీసుకొచ్చిన నిందితులు



సార్వత్రిక ఎన్నికల సందర్భంగా నోట్ల పంపిణీకి అడ్డుకట్ట వేయడానికి పోలీసులు తనిఖీలు చేపడుతున్న విషయం తెలిసిందే. జాతీయ రహదారితో పాటు హైదరాబాద్ లోని పలు ప్రాంతాల్లో పోలీసులు చెక్ పోస్టులు ఏర్పాటు చేశారు. బాలాపూర్ పోలీస్ స్టేషన్ పరిధిలో ఏర్పాటు చేసిన చెక్ పోస్టులో గురువారం పోలీసులు వాహనాలు తనిఖీ చేశారు. ఓ వాహనంలో పెద్ద మొత్తంలో నోట్లకట్టలు కనిపించడంతో వాటిని స్వాధీనం చేసుకున్నారు. ఆ నోట్లను పరీక్షించగా అవి నకిలీ నోట్లని తేలింది. వాటి విలువ సుమారు 25 లక్షలకు పైనే ఉంటుందని పోలీసు అధికారులు తెలిపారు. దీంతో ఆ వాహనం డ్రైవర్ తోపాటు నలుగురిని అదుపులోకి తీసుకున్నారు. ప్రాథమిక విచారణలో వారంతా మహారాష్ట్ర నుంచి వస్తున్నట్లు తేలిందని స్పెషల్ ఆపరేషన్ టీమ్ (ఎస్ఓటీ) మహేశ్వరం పోలీసులు తెలిపారు.

## పదేళ్లు అధికారంలో ఉండి ఫోన్ ట్యాపింగ్‌తో సంబంధం లేదంటారా?

పదేళ్లు అధికారంలో ఉండి ఇప్పుడు ఫోన్ ట్యాపింగ్‌తో మాకేం సంబంధం అంటారా? అని బీఆర్ఎస్ నేతలపై ఉపముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క మండిపడ్డారు. పదేళ్లు పాలించారు కాబట్టి ఈ వ్యవహారంలో వారికి బాధ్యత ఉంటుందన్నారు. దేశ భద్రత కోసం, ఉగ్రవాదులను పట్టుకోవడానికి ఫోన్ ట్యాపింగ్ చేస్తారన్నారు. కానీ ప్రతిపక్ష నేతలను నిర్వీర్యం చేసేందుకు ఫోన్ ట్యాపింగ్ చేస్తారా? అని ధ్వజమెత్తారు. ఇతరుల వ్యక్తిగత జీవితాల్లోకి తొంగిచూసే హక్కు మీకు ఎవరు ఇచ్చారు? అని ప్రశ్నించారు. భార్యాభర్తలు ఏం మాట్లాడుకుంటున్నారు? వ్యాపారులు ఏం మాట్లాడుకుంటున్నారు? అధికారులు ఏం మాట్లాడుకుంటున్నారు? జడ్జిలు ఏం మాట్లాడుకుంటున్నారు? ఇలా అందరి జీవితాల్లోకి...

వంటగదుల్లోకి... బెడ్రూంలలోకి వెళ్లి చూస్తారా? అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఫోన్ ట్యాపింగ్ పౌరుల భద్రతకు పెను ప్రమాదమన్నారు. మీ రాజకీయ, వ్యక్తిగత అవసరాల కోసం ఫోన్ ట్యాపింగ్ చేశారని బీఆర్ఎస్ నేతలపై ఆగ్రహం వ్యక్తం చేశారు. వ్యక్తిగత సమాచారం ఎలా వచ్చిందో విచారణలో తేలుతుందన్నారు. అధికారాన్ని అడ్డు పెట్టుకొని ప్రజాస్వామ్యాన్ని హత్య చేశారన్నారు.

## చేనేత కార్మికుల సమస్యపై రేవంత్ రెడ్డికి కేటీఆర్ లేఖ

చేనేత కార్మికుల సమస్యలపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లేఖ రాశారు. నేతన్నలపై కాంగ్రెస్ ప్రభుత్వం కక్ష కట్టిందని ఆ లేఖలో ఆరోపించారు. చేనేత కార్మికులు ఆత్మహత్యలు చేసుకుంటున్నప్పటికీ ఆదుకోరా? కార్మికులు రోడ్డునపడ్డా కనికరించరా? అని ప్రశ్నించారు. పదేళ్ల తర్వాత సమైక్యరాష్ట్రం నాటి సంక్షోభం చూస్తున్నామని ఆందోళన వ్యక్తం చేశారు. నేతన్నల బతుకులు ఆగమయ్యేలా కాంగ్రెస్ విధానాలు ఉన్నాయన్నారు. నేతన్నలకు కాంగ్రెస్ ప్రభుత్వం ఆర్డర్లు ఆపేసిందని ధ్వజమెత్తారు. గతంలో మాదిరే నేతన్నలకు చేతినిండా అర్డర్లు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు. బతుకమ్మ చీరల ఆర్డర్లు ఇవ్వడంతోపాటు ఎన్నికల కోడ్ వల్ల నిలిపివేసిన పెండింగ్ బిల్లులు వెంటనే చెల్లించాలన్నారు. చేనేతమిత్ర వంటి పథకాలను కాంగ్రెస్ ప్రభుత్వం పక్కన పెట్టిందని ఆరోపించారు.

ప్రస్తుతం అందుతున్న అన్ని కార్యక్రమాలను ప్రభుత్వం అమలు చేయాలని, అవసరమైతే మరింత సాయం చేయాలని కోరారు. కేవలం గత ప్రభుత్వంపై దుగ్గతో నేతన్నల పొట్ట కొట్టడం సరైంది కాదని అన్నారు. రైతన్న మాదిరే, నేతన్నలు ఆత్మహత్యలు చేసుకోవడం అత్యంత బాధాకరమన్నారు. వస్త్ర పరిశ్రమను ఆదుకోకపోతే కాంగ్రెస్ భారీ మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు.

# కాంగ్రెస్‌కు కీలక నేత గౌరవ్ వల్లభ్ రాజీనామా..

# సనాతనధర్మ వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేనని లేఖ

- కాంగ్రెస్ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు గౌరవ్ వల్లభ్ రాజీనామా లేఖ
- దిశానిర్దేశం లేని పార్టీలో కొనసాగలేనని వ్యాఖ్య
- దేశంలో సంపద సృష్టికర్తల్ని విమర్శించలేనంటూ లేఖ



కాంగ్రెస్‌ను వీడినట్టు పార్టీ జాతీయ ప్రతినిధి గౌరవ్ వల్లభ్ గురువారం ప్రకటించారు. పార్టీ ప్రాథమిక సభ్యత్వం సహా అన్ని పదవులకు రాజీనామా చేస్తూ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున్ ఖర్గేకు లేఖ రాశారు. పార్టీ దిశానిర్దేశం లేనిదిగా మారిందని గౌరవ్ తన లేఖలో పేర్కొన్నారు. తాను పార్టీ వీడటానికి కులగణన కూడా ఓ కారణమని అన్నారు. "దిశానిర్దేశం లేని పార్టీలో కొనసాగలేకపోతున్నాను. దేశంలో సంపద సృష్టికర్తలను విమర్శించలేను, సనాతనధర్మ వ్యతిరేక వ్యాఖ్యలు చేయలేను.

కాబట్టి, ప్రాథమిక సభ్యత్వం సహా పార్టీలో అన్ని పోస్టులకు రాజీనామా చేస్తున్నాను" అని ఆయన ట్విట్టర్ వేదికగా పేర్కొన్నారు. గౌరవ్ వల్లభ్ గతంలో ఖర్గే అధ్యక్ష ఎన్నికల ప్రచార బాధ్యతలు నిర్వహించారు. 2019లో ఝార?ండ్‌లోని తూర్పు జంషెడ్‌పూర్ నియోజకవర్గంలో తొలిసారిగా ఆయన ఎన్నికల బరిలో నిలిచారు. ఆ ఎన్నికల్లో ఆయన 18 వేల ఓట్లతో మూడో స్థానంలో నిలిచారు. 2023లో రాజస్థాన్‌లోని ఉదయ్‌పూర్ నియోజకవర్గం నుంచి అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసి ఓటమి చవిచూశారు. ఆయనపై బీజేపీ అభ్యర్థి 32 వేల ఓట్ల మెజారిటీతో గెలుపొందారు.

# యవ్వనం ఇక మీ చేతుల్లోనే.. వయసును వెనక్కి మళ్లించే సప్లిమెంట్స్ అమ్మకానికి.. నెలకు రూ. 28 వేలే!

మీరు చదివింది నిజమే! నిత్య యవ్వనంగా కనిపించే సీక్రెట్ ఒకటి అమ్మకానికి ఉంది. అది కూడా అత్యంత చవగ్గా. కేవలం రూ. 28 వేలకే మీరు దానిని సొంతం చేసుకొని వయసును రివర్స్ చేసుకోవచ్చు. ఇంకా నమ్మలేకపోతున్నారా? అయితే, ఇది చదవండి. పెరుగుతున్న వయసును వెనక్కి మళ్లించే (రివర్స్ చేసుకునే) సీక్రెట్ సప్లిమెంట్స్ తన వద్ద ఉన్నాయంటున్నాడు అమెరికాకు చెందిన 46 ఏళ్ల మిలియనీర్ వ్యాపారవేత్త బ్రయాన్ జాన్సన్. ఆ సప్లిమెంట్లతో తాను తన వయసును 5.1 సంవత్సరాలు తగ్గించుకున్నట్టు చెప్పాడు. వయసును రివర్స్ చేసే ఈ సప్లిమెంట్లకు ఆయన 'ప్రాజెక్ట్ బ్లూప్రింట్' అని పేరు పెట్టాడు. ఇందులో డైట్‌తోపాటు వందకుపైగా రోజువారీ సప్లిమెంట్లు ఉంటాయి. ఈ ప్రాజెక్టు కోసం ఆయన ఏకంగా 2 మిలియన్ డాలర్లు.. మన కరెన్సీలో దాదాపు రూ. 16 కోట్లు ఖర్చు పెట్టాడట. ఇప్పుడీ యవ్వన సీక్రెట్‌ను ఫాస్ట్‌ఫుడ్ తినేందుకు అయ్యే ఖర్చుకంటే చవగ్గా అమ్ముతానని ప్రకటించాడు. 30 రోజులకు కేవలం 343 డాలర్లు (దాదాపు రూ. 28,624)కు విక్రయిస్తానని పేర్కొన్నాడు. ఇందులో డ్రింక్ మిక్స్, ప్రొటీన్, 8 ట్యాబ్లెట్లు,




స్నేక్ ఆయిల్, 67 పోటెంట్ మందులు, 400 కేలరీలు ఉంటాయి. 1000కిపైగా ప్రయోగాల అనంతరం వీటిని రూపొందించినట్టు తెలిపాడు. సిలికాన్ వ్యాలీ ఎగ్జిక్యూటివ్ అయిన జాన్సన్ తన బ్లూప్రింట్ స్టాక్‌తో ఆహారం నుంచి 400 కేలరీలను ప్రత్యామ్నాయంగా తీసుకోవడం ద్వారా తన వయసును 5 ఏళ్లు వెనక్కి మళ్లించినట్టు చెప్పుకొచ్చాడు. ప్రాజెక్ట్ బ్లూప్రింట్‌తో తన వయసును వెనక్కి తిప్పినట్టు ఆయన చెబుతున్నప్పటికీ దీనికి శాస్త్రీయ అధారాలు లేవు. అంతేకాదు, జాన్సన్ చెబుతున్న యాంటీ ఏజింగ్ థెరపీకి ఏడాదికి 2 మిలియన్ డాలర్లు వరకు ఖర్చు చేయాల్సి వస్తుంది. కాబట్టి దీనిని భరించడం అందరికీ సాధ్యమయ్యే పనికాదు. ఆ సొమ్మేం పెద్ద లెక్క కాదనుకుంటే మాత్రం జాన్సన్‌ను సంప్రదించవచ్చు.ం

## అ అంటే అప్పులు, ఆ అంటే ఆవారా ఖర్చులు

టీడీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేశ్ ఎన్నికల ముంగిట తన విమర్శలకు పదునుపెట్టారు. అ అంటే అప్పులు, ఆ అంటే ఆవారా ఖర్చులు... నియంత జగన్ మోహన్ రెడ్డి నవ్యాంధ్ర నెత్తిన నిప్పులు పోశారని మండిపడ్డారు. ఇష్టారాజ్యంగా అప్పులు చేసి ఐదున్నర కోట్ల ఆంధ్రుల భవిష్యత్తును తాకట్టు పెట్టాడని ధ్వజమెత్తారు. "ఇన్ని అప్పులు చేసి రాష్ట్రంలో కనీసం రోడ్లు అయినా వేశారా? ఒక్క రోడ్డు బాగుందా? ఒక్క ఉద్యోగం వచ్చిందా? ఒక్క పరిశ్రమ వచ్చిందా? అసలు, ఏపీకి రాజధాని ఉందా? ఒక్కటంటే ఒక్క సాగునీటి ప్రాజెక్టు పూర్తయిందా?" అంటూ లోకేశ్ నిలదీశారు. కనీసం జీతాలు,

పెన్షన్లు కూడా ఇవ్వలేని పరిస్థితి నెలకొందని విమర్శించారు. అంతేకాదు, ప్రతి మంగళవారం అప్పు పుడితేనే సర్కారు ఊపిరి పీల్చుకునే దుస్థితి అని పేర్కొన్నారు. 2023లో 52 మంగళవారాలు ఉంటే, 49 వారాలు ఆర్బీఐ నుంచి ఏపీ అప్పు తెచ్చిందని లోకేశ్ ఆరోపించారు.

## రాజ్యసభ సభ్యులుగా ప్రమాణస్వీకారం చేసిన ముగ్గురు వైసీపీ నేతలు

కొత్తగా ఎన్నికైన ముగ్గురు వైసీపీ రాజ్యసభ సభ్యులు ప్రమాణస్వీకారం చేశారు. వైవీ సుబ్బారెడ్డి, గొల్ల బాబూరావు, మేడా రఘునాథ్ రెడ్డిలతో ఉప రాష్ట్రపతి, రాజ్యసభ ఛైర్మన్ జగ్దీప్ ధన్కడ్ ప్రమాణం చేయించారు. వీరిలో వైవీ సుబ్బారెడ్డి, మేడా రఘునాథ్ రెడ్డి ఇంగ్లీష్ లో ప్రమాణం చేయగా... గొల్ల బాబూరావు హిందీలో ప్రమాణం చేశారు. కొత్త సభ్యులతో కలిపి ప్రస్తుతం రాజ్యసభలో వైసీపీ సభ్యుల సంఖ్య 11కు చేరుకుంది. ఈ క్రమంలో రాజ్యసభలో నాలుగో పెద్ద పార్టీగా వైసీపీ అవతరించింది. 97 మంది రాజ్యసభ సభ్యులతో బీజేపీ అగ్ర స్థానంలో ఉండగా... 29 మంది సభ్యులతో కాంగ్రెస్, 13 మంది సభ్యులతో టీఎంసీ రెండు, మూడు స్థానాల్లో ఉన్నాయి. ప్రమాణస్వీకారానికి ముందు మీడియాతో గొల్ల బాబూరావు మాట్లాడుతూ... ముఖ్యమంత్రి జగన్ రాజ్యసభలో దళితులకు అవకాశం కల్పించారని అన్నారు. సామాజిక న్యాయానికి జగన్ పెద్దపీట వేశారని కొనియాడారు. పేదల సమస్యలను కేంద్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్తానని చెప్పారు.

## నన్ను కొనేంత దమ్ము బీజేపీకి లేదు..

- మొదటి పేజి తరువాయి

జరిగింది. దీనిపై స్పందిస్తూ ప్రకాష్ రాజ్ సంచలన ట్వీట్ చేశాడు. నన్ను కొనేంత సైద్ధాంతిక బలం బీజేపీకి లేదని వ్యంగ్యంగా స్పందించాడు ప్రకాష్ రాజ్. ప్రకాష్ రాజ్ ట్వీట్ సోషల్ మీడియాలో వైరల్ గా మారింది. బీజేపీపై వివాదాస్పద కామెంట్స్ చేయటం ప్రకాష్ రాజ్ కి కొత్తేమి కాదు గతంలో చంద్రయాన్ 3 లాంచింగ్ సమయంలో కూడా ప్రధాని మోడీని ఉద్దేశించి సంచలన ట్వీట్ చేశాడు. చంద్రయాన్ సక్సెస్ అయ్యాక వచ్చే మొదటి ఫోటో ఇదేనంటూ ఒక వ్యక్తి చంద్రమండలం మీద టీ అమ్ముతున్న కార్టూన్ ని ట్వీట్ చేశాడు ప్రకాష్ రాజ్. ఆ సమయంలో నెట్టింట విమర్శలు వెల్లువెత్తడంతో జోక్ చేశానని వివరణ ఇచ్చాడు.

## టీడీపీ అధినేత చంద్రబాబుకు ఈసీ నోటీసులు

- మొదటి పేజి తరువాయి

చేసింది. చంద్రబాబు ప్రసంగాలపై 48 గంటల్లో వివరణ ఇవ్వాలని ఆ నోటీసుల్లో స్పష్టం చేశారు. చంద్రబాబు ప్రజాగళం పేరిట ఎన్నికల ప్రచార యాత్ర సాగిస్తున్న సంగతి తెలిసిందే. మార్చి 31న ఆయన కర్నూలు జిల్లా ఎమ్మిగనూరు, ప్రకాశం జిల్లా మార్కాపురం, బాపట్ల జిల్లా కేంద్రంలో ప్రజాగళం సభలకు హాజరయ్యారు.

## బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటయ్యాయి

పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బీఆర్ఎస్, కాంగ్రెస్ పార్టీలు ఒక్కటయ్యాయని బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, కరీంనగర్ ఎంపీ బండి సంజయ్ ఆరోపించారు. ఆ రెండు పార్టీలు డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నాయని విమర్శించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ కాళేశ్వరం అంటుంటే... బీఆర్ఎస్ కృష్ణ నీళ్లంటూ తప్పించుకునే ప్రయత్నాలు చేస్తున్నాయన్నారు. కాంగ్రెస్ ఫోన్ ట్యాపింగ్ అంటుంటే... బీఆర్ఎస్ నీళ్లు ఇవ్వడం లేదని అంటున్నారని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో అప్పుడే వ్యతిరేకత మొదలైందన్నారు. 6 గ్యారెంటీల అమలుపై చర్చ సాగుతోందన్నారు. మహిళలకు రూ.2500, రూ.4000 పెన్షన్ ఇచ్చారా? అని నిలదీశారు.

రైతు భరోసా రూ.15 వేలు ఎక్కడని ప్రశ్నించారు. వ్యవసాయ కూలీలకు రూ.15వేలు, వడ్లకు రూ.500 బోనస్ ఎందుకు ఇవ్వడం లేదన్నారు. ఈ హామీలను నెరవేర్చనందున కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజల్లో తీవ్ర వ్యతిరేకత వచ్చిందన్నారు. 100 రోజుల పాలనపై మాట్లాడిన బీఆర్ఎస్ నేతలు 6 గ్యారెంటీలపై ఎందుకు ప్రశ్నించడం లేదో చెప్పాలన్నారు.

# పాలీసెట్ కు ఉచిత శిక్షణ...



**గుంతకల్ మండలం సీ కే న్యూస్ ప్రతినిధి, రిపోర్టర్ (రాజు)** గుంతకల్ పట్టణంలోని సరోజినీ నాయుడు బాలికల ఉన్నత పాఠశాల ఆవరణంలో నిర్వహిస్తున్న ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాలలో విద్యార్థులకు ఉచితంగా పాలీసెట్ శిక్షణ తరగతులు నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ శివకుమారి, సమన్వయకర్త రాజేంద్రప్రసాద్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఈనెల 5 వరకు ప్రవేశ పరీక్షకు దరఖాస్తు చేసుకోవడానికి అవకాశం ఉందని పేర్కొన్నారు.

# కల్వరాల గ్రామంలో C - VIGIL పై అవగాహన

- మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరుడు కల్వరాల నరసింహ



**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** ఎన్నికల సందర్భంగా జరిగే ఎన్నికల ప్రవర్తనా నియమావళి ఉల్లంఘన పై మరియు ఎన్నికల వ్యయ ఉల్లంఘన పై %ఇ- ఎ×+×ా% కు రిపోర్ట్ చేసే విధానంపై గురువారం గ్రామ పంచాయితీ కార్యదర్శి కురుమన్న తో కలిసి గ్రామంలో అవగాహన కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు ప్రధాన అనుచరుడు కల్వరాల నరసింహ ,యువకులు తదితరులు పాల్గొన్నారు

# ఈ నెల 6న కొల్లాపూర్ కు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక

- కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే పిలుపు మేరకు ముఖ్య నాయకుల సమావేశం
- శనివారం నాగర్ కర్నూల్ పార్లమెంట్ అభ్యర్థి ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ రాక
- గ్రామ గ్రామాన ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ అభిమానులు తరలిరావాలి
- ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఎంపీ అభ్యర్థి గెలుపుకై పని చేయాలి
- నూటికి నూరు శాతం ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ను పార్లమెంటుకు పంపుతాం





**సీ కే న్యూస్ ప్రతినిధి, కొల్లాపూర్:** కొల్లాపూర్ నియోజకవర్గ మాజీ శాసనసభ్యులు భీరం హర్షవర్ధన్ రెడ్డి ఆదేశాల మేరకు బిఆర్ఎస్ ముఖ్య నాయకుల సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ కొల్లాపూర్ మండల అధ్యక్షుడు రామ్ చందర్ యాదవ్ మాజీ జెడ్పిటిసి కాటం జంబులయ్య మాట్లాడుతూ ఎంపీ ఎన్నికల సనాహక సమావేశాలు ఈ నెల 6 శనివారం రోజున కొల్లాపూర్ మండల కేంద్రంలోని ఉన్న ఎస్ఎం ఫంక్షన్ హాల్ బస్ డిపో ఎదురుగా ఉదయం 10 గంటలకు నిర్వహిస్తున్నామనీ, ఈ సన్నాక సభకు ముఖ్యఅతిథిగా నాగర్కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి అయిన డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ వస్తున్నారు కావున నియోజకవర్గంలో గ్రామ, గ్రామాన ఉన్నటువంటి బిఆర్ఎస్ మరియు స్వేరోస్ నాయకులు,కార్యకర్తలు ప్రతి ఒక్కరు అధిక సంఖ్యలో పాల్గొని ఇట్టి కార్యక్రమాన్ని విజయవంతం చేయవలసిందిగా వారు కొల్లాపూర్ మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి పిలుపుమేరకు కొల్లాపూర్ నియోజక వర్గ ప్రజలందరికీ పెద్ద మొత్తంలో తరలిరావాలని పిలుపునివ్వడం జరిగింది అలాగే ప్రతి బిఆర్ఎస్ కార్యకర్త ప్రతి స్వేరో నాగర్ కర్నూల్ పార్లమెంట్ ఎంపీ అభ్యర్థి డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ గెలుపుకై పని చేయాలని వారు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జి.నరేందర్ రెడ్డి మాజీ మార్కెట్ చైర్మన్,కారంగి బ్రహ్మయ్య బిఆర్ఎస్ జిల్లా యువ నాయకులు,కల్మూరి నిరంజన్ మాజీ రైతు సేవా సమితి అధ్యక్షులు,శంకర్ నాయక్ ఎంపీటీసీ,కట్ట శ్రీనివాసులు బిఆర్ఎస్ నాయకులు,భాస్కర్ గౌడ్ బిఆర్ఎస్ నాయకులు, శ్రీనివాసులు బిఆర్ఎస్ నాయకులు,హరికృష్ణ బిఆర్ఎస్ నాయకులు బాలరాజు బిఆర్ఎస్ నాయకులు,భీమిని శేషయ్య బిఆర్ఎస్ నాయకులు,శ్రీనివాసులు బిఆర్ఎస్ నాయకులు, మోహన్ కుమార్ స్వేరోస్ తాలూకా ఇంచార్జ్ మరియు బీఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ 8వ రోజు మేమంతా సిద్ధం బస్సు యాత్ర.

**తిరుపతి జిల్లా చిన్న సింగమలలో ఆటో, టిప్పర్ డ్రైవర్లతో ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్ ముఖాముఖి.**



**ఈ సందర్భంగా సీఎం శ్రీ వైయస్.జగన్ ఏమన్నారంటే..:**

ఈరోజు ఇక్కడ.. ఆటోలు నడుపుకొంటూ, ట్యాక్సీలు,టిప్పర్లు నడుపుకొంటూ తమ జీవనం కొనసాగిస్తున్న పరిస్థితిలో ఉన్న అన్నదమ్ములందరికీ కూడా ఈ రోజు ఈ కార్యక్రమానికి స్వాగతం.

మనమంతా కూడా ఈరోజు ఇక్కడ ఏకమై ఒకవైపున మన సమస్యలను వినేందుకు, మన తరపున మనకు ఎటువంటి సమస్యలున్నాయని చెప్పి మా తరపున చట్ట సభలో ఉండాలి, అలా ఉంటే మా సమస్యలు కూడా గవర్నమెంట్ దృష్టికి తీసుకుని పోతాం, తద్వారా గవర్నమెంట్ దగ్గర నుంచి సానుకూల స్పందన మాకు వస్తుంది అని మీరు అడిగిన రిక్వెస్ట్‌కు మొట్ట మొదటి ప్రభుత్వం అనుకుంటా.. అది మన వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అని చెబుతున్నాను.

**మీలో నుంచి ఒకరిని చట్టసభలకు..**

మీలో నుంచి కూడా ఒకరిని ఏకంగా చట్టసభలో కూర్చోబెట్టేందుకు శింగనమల నియోజకవర్గం నుంచి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థిగా కూడా నిలబెడుతున్నాం. నాకు ఈ ప్రస్తావన వచ్చినప్పుడు శింగనమల నియోజకవర్గం నుంచి ఈ మాదిరిగా ఒక టిప్పర్ డ్రైవర్ ను మనం అసెంబ్లీకి నిలబెట్టే కార్యక్రమం చేస్తే బాగుంటుందని, ఒక అభ్యర్థి ఉన్నాడు అని నా దగ్గరకు ప్రస్తావన వచ్చినప్పుడు నిజంగా నేను అనుకున్నాను.. ఆ అభ్యర్థి ఎవరు? ఆ అభ్యర్థికిసంబంధించిన చదువులేమిటి? అని అడిగాను. చదువు విషయానికి వచ్చే సరికే మాదిగ సామాజిక వర్గానికి సంబంధించిన ఆ వీరాంజనేయులు అనే వ్యక్తి, ఆ మనిషి.. మన పార్టీకి కార్యకర్తగా చాలా సంవత్సరాలుగా ఉన్నాడు. కార్యకర్తగా ఉంటూనే తాను ఎంఏ చదివి, ఎంఏతోనే చదువు సరిపెట్టకుండా ఏకంగా ఎంఏ ఎకనామిక్స్, ఆ తర్వాత బీఈడీ కూడా పూర్తి చేసిన పరిస్థితిలో ఆ అభ్యర్థి ఉన్నాడు.

అంత గొప్ప చదువులు చదివి కూడా టిప్పర్ డ్రైవర్ గా తన కాళ్ల మీద తాను నిలబడ్డారు. కారణం ఏంటంటే తాను ఉద్యోగం రావడం లేదని చెప్పి తాను బాధపడలేదు. చంద్రబాబు హయాంలో తనకు ఉద్యోగం దొరక్కపోయినా కూడా తాను బాధపడలేదు. తాను టిప్పర్ డ్రైవర్ గా అయినా సరే తన కుటుంబాన్ని పోషించుకునేందుకు ఎటువంటి ఇబ్బంది కూడా పడకుండా తన కుటుంబాన్ని పోషించడం మొదలు పెట్టాడు.అటువంటి వ్యక్తిని ఎవరైనా కూడా భుజం తట్టి శభాష్ అని చెప్పి అనాల్సింది. అటువంటి వీరాంజనేయులును, చంద్రబాబు నాయుడు గారి హయాంలో ఎంఏ చదివి, బీఈడీ చదివి టిప్పర్ డ్రైవర్ గా తన జీవితం కొనసాగుతున్న ఆ వీరాంజనేయులును, మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఏకంగా ఎమ్మెల్యే టికెట్ ఇచ్చి ఈరోజు మీ అందరి ప్రతినిధిగా నిలబెడుతున్నాం. మీ అందరి ప్రతినిధిగా, మీ అందరికీ తోడుగా ఉంటూ మీ సమస్యలను కూడా చట్టసభల్లో లేవనెత్తడానికి మీ తరపున మీ సోదరుడిగా చట్టసభలో ఉండేందుకు నిలబెడుతున్నాను.

ఇలాంటి ఈ వ్యక్తిని ప్రతి సామాజిక వర్గం నుంచి, ప్రతి వృత్తి నుంచి వీలైతే చట్టసభలోకి తీసుకుని రాగలిగితేనే వాళ్ల సమస్యలు రెప్రజెంట్ కాబడతాయి అన్న సంగతి తెలిసి ఉన్నా కూడా 14 ఏళ్లు ముఖ్యమంత్రిగా పరిపాలన చేసినా కూడా, 3 సార్లు ముఖ్యమంత్రి అయినా కూడా ఇలా ఈ టిప్పర్ డ్రైవర్ వృత్తి చేసుకుంటున్న వర్గానికి సంబంధించిన వ్యక్తి చట్టసభలో కూర్చుంటే డ్రైవర్లకు సంబంధించిన సమస్యలు అన్నీ ఓ కొలిక్కి తీసుకురాగలిగే అవకాశం ఉంటుంది. వాళ్లు పడుతున్న ఇబ్బందులు కూడా ప్రభుత్వం దృష్టికి తీసుకొచ్చే కార్యక్రమం ఎఫెక్టివ్ గా చేయగలుగుతారు అని తెలిసి ఉండి కూడా అవహేళన చేస్తూ ఇదే పెద్ద మనిషి చంద్రబాబు నాయుడు గారు ఏమన్నారు.

**టిప్పర్ డ్రైవరని బాబు అవహేళన...**

జగన్ ఒక టిప్పర్ డ్రైవర్ కు సీటు ఇచ్చాడు అని చంద్రబాబు అవహేళన చేస్తూ ఇలా ఇలా చూపించాడు. అంతటితో కూడా ఆగిపోకుండా టిప్పర్ డ్రైవర్ అనే సరికే కాదు.. వేలి ముద్రగాడు అని కూడా అనేశారు చంద్రబాబు.

**నేను అడుగుతున్నా.. ఇదే చంద్రబాబును.**

నేను చంద్రబాబునాయుడుగారిని.. అవునయ్యా.. జగన్ టిప్పర్ డ్రైవర్ కే సీటు ఇచ్చాడు. నువ్వు అవహేళన చేసేందుకు ఏం తప్పు చేశాడయ్యా? జగన్ అని అడుగుతున్నాను. నిజంగా నువ్వు చేయలేని పని, నువ్వు కోట్లు కోట్లు డబ్బులున్న పెత్తందార్లకు టికెట్లు ఇచ్చావు. నేను ఒక సామాన్యుడికి, ఒక పేదవాడికి పార్టీ తరపున నిలబెట్టించి టికెట్ ఇచ్చి గెలిపించే కార్యక్రమం నేను చేస్తున్నాను. నిజంగా నీకు, నాకు ఉన్న తేడా ఇదీ చంద్రబాబూ అని ఒక వైపున చెబుతూ, మరో వైపున నిజంగా ఈరోజు గర్వపడుతున్నాను. ఎందుకు తెలుసా? సొంత ఆటోలు కొనుక్కుని, ఈరోజు ట్యాక్సీలు కొనుక్కుని నడిపేవారు ఎంత మందో తెలుసా? అక్షరాలా 3,93,655 మంది.

తమ జీవితం మీద తామే కంట్రోల్ తీసుకుంటూ తమ జీవితం వేరే వాళ్ల మీద ఆధారపడకుండా.. చదువుకున్న వాళ్లే వీరంతా కూడా. కాస్తో కూస్తో పెట్టుబడి పెట్టేవాళ్లే వీళ్లంతా. వీళ్లంతా కూడా ముందుకు వచ్చి ఎవడో ఉద్యోగం ఇవ్వలేదనో, ఎవడో తోడుగా ఉండటం లేదనో భయపడకుండా తామంతట తామే సొంత ఆటో కొనుక్కుని, సొంత ట్యాక్సీ కొనుక్కుని తమ కుటుంబాలను పోషిస్తున్న వారు అక్షరాలా 3,93,655 మంది. మొట్ట మొదటి ప్రభుత్వం.. వాళ్లు ఉన్నారు అని గమనించి, వాళ్లకు తోడుగా, అండగా ఉంటూ వాళ్లను ప్రోత్సహించాం. ఎందుకంటే ప్రతి సంవత్సరం కూడా ఫిట్ నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలంటే బండికి ఇన్సూరెన్స్ ఉండాలి, చిన్న చిన్న రిపేర్లు చేయించాలి. ఈ రెండూ చేపిస్తే తప్ప ఫిట్ నెస్ సర్టిఫికెట్ రాదు. ఫిట్ నెస్ సర్టిఫికెట్ రావాలి అంటే కనీసం అంటే రూ.10 వేలు ఇన్సూరెన్స్ కోసమని, రిపేర్ల కోసం అయినా గానీ ఖర్చు పెట్టి.. ఆ రూ.10 వేలు ముందే జమ చేసి, ఖర్చు పెట్టి అన్నీ చేస్తే తప్ప ఫిట్ నెస్ సర్టిఫికెట్ వచ్చే కార్యక్రమం జరగదు.

**ఈ దఫా టిప్పర్ డ్రైవర్లకూ...**

మరి ఈ మాదిరిగా ఫిట్ నెస్ సర్టిఫికెట్ తీసుకోవాలంటే ఆటో డ్రైవర్లకు, ట్యాక్సీ డ్రైవర్లకు ఇంకా కాస్తా కూస్తో ఒక అడుగు ముందుకు వేసి ఈసారి మన ప్రభుత్వం వచ్చిన తర్వాత సొంత టిప్పర్లు ఉన్న టిప్పర్ డ్రైవర్లను కూడా ఈ కేటగిరీలోకి తీసుకొస్తాం. వీళ్లందరికీ కూడా క్రమం తప్పకుండా మన ప్రభుత్వం ప్రతి సంవత్సరం వీళ్లకు తోడుగా, అండగా ఉంది అని చెబుతూ ఏకంగా 3,93,655 మందికి క్రమం తప్పకుండా ఇచ్చే కార్యక్రమం చేస్తున్నాం.

ఈ 3,93,655 మందికి.. వాళ్ల కుటుంబాలకు మంచి చేస్తూ ప్రతి సంవత్సరం క్రమం తప్పకుండా వరుసగా ప్రతి సంవత్సరం రూ.10 వేలు ఇస్తూ 5 సంవత్సరాల్లో 50 వేలు పొందిన వారు కూడా ఇందులో ఉన్నారు. మొత్తంగా రూ.1,296 కోట్లు వీళ్లకు ఇచ్చాం.

మరొక్క సారి చెబుతున్నాను. వాహన మిత్ర అనే స్కీము తీసుకొచ్చి సొంత ట్యాక్సీ గానీ, సొంత ఆటో గానీ కొనుక్కుని తన జీవనం సాగిస్తున్న సొంతంగా చేసుకుంటున్న ఇటువంటి వాళ్లకు ఏకంగా ఈ 58 నెలల కాలంలో రూ.1.296 కోట్లు వాళ్ల చేతుల్లో పెట్టాం. ఈ ఒక్క పథకం ద్వారా ఈరోజు మీ అందరికీ మరొక్క మాట చెబుతున్నాను. మరలా మళ్లీ మన ప్రభుత్వం వచ్చిన తర్వాత ఈసారి సొంతంగా టిప్పర్లు కొనుక్కుని, సొంతంగా లారీలు కొనుక్కుని వాళ్ల జీవనం వాళ్లు నడిపించుకుంటున్న వాళ్లను కూడా ఈ జాబితాలోకి తీసుకుని వస్తాం అని ఈ సందర్భంగా చెబుతున్నాను.

వీళ్లందరికీ కూడా ఈ కార్యక్రమం ఎందుకు చేస్తున్నామో తెలుసా? కారణం స్వయం ఉపాధి రంగంలో వీళ్లంతట వీళ్లు స్వయం ఉపాధి పొందుతూ అడుగులు ముందుకు వేస్తున్నారు. ఎవరి మీదో ఆధారపడకుండా తమ కాళ్ల మీద తాము నిలబడుతూ తమ కుటుంబాన్ని తాము పోషించేందుకు అడుగులు ముందుకు వేస్తున్నారు. ఇక ఎలాగూ మామూలుగా ఉన్న డ్రైవర్లకు, మిగిలిన వాళ్లందరికీ కూడా మన నవరత్నాల్లోని అన్ని పథకాలూ ఎలాగూ వాళ్లందరికీ కూడా అందుతున్నాయి. అమ్మ ఒడి దగ్గర నుంచి మొదలు పెడితే, వారింట్లో అవ్వాతాతలకు పెన్షన్ దగ్గర నుంచి మొదలు పెడితే వాళ్లింట్లో ఉన్న పెద్దవాళ్లకు చేయూత దగ్గర నుంచి మొదలు పెడితే అన్నీ కూడా ఎలాగూ అందుతున్నాయి. ఈ రోజు మీ అందరితో ఈ వేదికపై నుంచి మీరు చెప్పాల్సింది ఏదైనా ఉంది అంటే మీ దగ్గర నుంచి కూడా ఏదైనా విందాం అని అనుకుంటున్నాను. మైకు మీకు ఇస్తాను. మీ తరపు నుంచి మీరు ఏదైనా చెప్పాలనుకుంటే కూడా వినేందుకు సిద్ధంగా మీ బిడ్డ, మీ అన్న మీ తమ్ముడు, మీకెప్పుడూ అందుబాటులో ఉంటాడు అని ఈ సందర్భంగా తెలియజేస్తూ మీలో ఎవరైనా మాట్లాడాలి అనుకుంటే మైకు నేరుగా మీకే ఇస్తాం.

ఈ జిల్లాలో ఈ మాదిరిగా వాహన మిత్ర పొందుతున్న వాళ్లు ఎంత మందో తెలుసా? ఈ జిల్లాలో ఏకంగా 18,000 కుటుంబాలు వాహన మిత్ర పొందుతున్నారు. ఈ జిల్లాలో వీళ్లకు ఇచ్చింది రూ.61 కోట్లు. ఈ 7 సెగ్మెంట్లలోనే ఇచ్చాం. మీ సలహాలు, సూచనలు ఇంకా ఏమైనా ఉంటే రాసి, ఆ స్లిప్పులన్నీ కూడా ఆ బాక్సులు వేయండి. వ్యక్తిగతంగా మీరు ఏదైతే చెప్పాలనుకున్నారో అది రాయండి. అందరికీ మైకులు ఇవ్వలేం, అందరూ మాట్లాడేంత టైమ్ ఉండదు కాబట్టి.. మనకు కూడా ఇంకా ప్రోగ్రాములు చాలా ఉన్నాయి కాబట్టి.. ఆ స్లిప్పుల మీద మీరు రాసేస్తే, మీరు ఇవ్వాలనుకున్న సూచనలు, సలహాలు ఆ బాక్సులో మీరు వేసేస్తే అవన్నీ నా దాకా వస్తాయి. అందులో ఉన్న మంచివేదైనా, ముఖ్యమైనవి ఏదైనా ఉండి మనం ఇన్‌కార్పొరేట్ చేయగలిగినవన్నీకచ్చితంగా చేద్దాం. అని సీఎం శ్రీ వైయస్.జగన్ తన ప్రసంగాన్ని ముగించారు.

# సర్వేపల్లిలో తిరుగులేని శక్తిగా మారుతోన్న సోమిరెడ్డి



30 కుటుంబాలు వైసీపీ నుండి తెలుగుదేశం పార్టీలో చేరిక

ప్రతి ఒక్కరినీ పేరుపేరునా పలకరించి ఆత్మీయ ఆహ్వానం పలికిన మాజీ మంత్రి, సర్వేపల్లి టీడీపీ అభ్యర్థి సోమిరెడ్డి చంద్రమోహన్ రెడ్డి

**సీ కే న్యూస్ ప్రతినిధి,** వైసీపీ నుంచి వెల్లువలా జరుగుతున్న చేరికలతో భారీ విజయం దిశగా తెలుగుదేశం పార్టీ

ఐదేళ్ల పాలనలో అక్రమ మైనింగ్, భూకుంభకోణాలు, అవినీతి, దోపిడీ, కక్షసాధింపులు తప్ప అభివృద్ధి కరువైందని ఆవేదన వ్యక్తం చేస్తూ వైసీపీని వీడుతున్న కీలక నాయకులు, కేడర్

సోమిరెడ్డిని ఎమ్మెల్యేగా ఆశీర్వదించి సర్వేపల్లిని సమగ్ర అభివృద్ధి చేసుకోవాలనే నిర్ణయానికి వచ్చేసిన ప్రజానీకం

నెల్లూరు వేదాయపాలెం సోమిరెడ్డి కార్యాలయంలో మనుబోలు మండలం జట్ల కొండూరు పంచాయతీ నుండి పార్టీలో చేరిన వారిలో చలమల ధనయ్య, నావూరు రామయ్య, దాసరి దుర్గాప్రసాద్, గోపిరెడ్డి జయచంద్ర, బండి నాని, నలబాయిా రమేష్, కంటే వెంకటేష్, బండి వంశీకృష్ణ చెముడుగుంట శివ, భూతాటి రవి, మాడ ధనుంజయ్య , మాడా యానాదయ్య, బిక్కి సీనయ్య, అందే సుబ్బరాయులు వీటితో పాటు మరో 16 కుటుంబాలు

పార్టీలో చేరిన వారికి పార్టీ కండువాలు కప్పి సాదరంగా ఆహ్వానించిన సోమిరెడ్డి

ప్రజల నుంచి వస్తున్న విశేష స్పందన చూస్తుంటే 1994, 1999 ఎన్నికల మెజార్టీలను అధిగమించడం ఖాయంగా కనిపిస్తోందన్న సోమిరెడ్డి

# ఫ్లాష్ ఫ్లాష్....గూడూరు మండలం పగడాలపల్లి YCP నుండి 30 కుటుంబాలు TDP లో చేరిక....



**సీ కే న్యూస్ ప్రతినిధి,** గూడూరు నియోజకవర్గం(%ఙూ):– మన గూడూరు – మన సునీల్ గూడూరు రూరల్ మండలం పగడాలపల్లి గ్రామం %ఙూ% నుండి నంబూరు శ్రీహరి నాయుడు గారి ఆధ్వర్యంలో 30 కుటుంబాల %ఙూ% వారిని పార్టీ కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించిన.... శ్రీ పాశిం సునీల్ కుమార్ గారు మాజీ శాసన సభ్యులు %ఁ% నియోజకవర్గ అభ్యర్థి స్థానిక నాయకులు ఆధ్వర్యంలో కలిచేటి కృష్ణా రెడ్డి,వార్డు మెంబర్ వెంకటరత్నమ్మ,బొడుగు శ్రీనివాసులు,మద్దాలి వెంకటేశ్వర్లు తదితరులను కండువా కప్పి ఆహ్వానించారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు కొండూరు వెంకటేశ్వర్లు రాజు,నంబూరు వెంకటేశ్వర్లు నాయుడు,పుట్టి వెంకటేశ్వర్లు నాయుడు,జిల్లా అధికార ప్రతినిధి బిల్లు చెంచురామయ్య, బొమ్మిరెడ్డి పెంచల రెడ్డి తదితరులు పాల్గొన్నారు

# గూడూరు పట్టణంలో 3,4,5 సచివాలయాలలో పెన్షన్ల పంపిణీని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ బృందం.....



**సీ కే న్యూస్ ప్రతినిధి,**

పెన్షనర్లు ఇబ్బంది పడకుండా పంపిణీలోని లోటుపాట్లను సరిదిద్దుకోవాలి.... టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్

పెన్షన్ల సొమ్ము, ఆసరా మరియు చేయూత నిధులు బినామీ కాంట్రాక్టర్లు కు చెల్లించి లబ్దిదారులకు మొండి చేయి చూపి టీడీపీ పై ఫేక్ ప్రచారమా?.. మాజీ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్

నేడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మరియు గూడూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కలిసి 3,4,5 సచివాలయాలు సందర్శించి పెన్షన్ల పంపిణీ లోటుపాట్లను పరిశీలించి అక్కడి సిబ్బందికి పెన్షనర్లు ఇబ్బంది పడకుండా సక్రమంగా సమయానికి పెన్షనర్లు పంపిణీ చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు.

అనంతరం పార్టీ కార్యాలయంలో పెన్షన్ల పంపిణీ పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం కిరణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మే 13 వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌరవ వేతనం పొందుతున్న వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్మును ప్రజల వద్దకు వెళ్లి ఈ రెండు నెలలు పంపిణీ చేయకూడదని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నందున వాలంటీర్లు ఈ విధులలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ మార్చి నెల 31 వ తేదీన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం ఈ విషయం పక్కదారి పట్టించి తెలుగుదేశం పార్టీ వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇవ్వడాన్ని అడ్డుకుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి సాక్షి పేపర్లో మార్చి 28వ తేదీన బడ్జెట్లో డబ్బు కేటాయింపు మార్చి నెల కనుక ఆలస్యం అవుతుంది అని పెన్షన్లు ఏప్రిల్ 3వ తేదీ పంపిణీ చేస్తామని రాశారని ,కానీ 31వ తేదీ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు వచ్చాక , ఆ విషయం పక్కదారి పట్టించి రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీ పెన్షన్లు పంపిణీ అడ్డుకుంటుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వైయస్సార్ ఆసరా మరియు వైఎస్ఆర్ చేయూత బటన్ నొక్కి నెల అయిందని నేటికీ లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ కాలేదని పెన్షన్ల డబ్బు ఆసరా మరియు చేయూత డబ్బు వారి బినామీ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించేసి డబ్బులు లేక మూడో తేదీ వరకు పెన్షన్లు పంపిణీ చేయలేని ఈ అసమర్థ ప్రభుత్వం ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీ పై నెట్టి పబ్బం గడుపుకుంటుందని వారు విమర్శించారు. రోగులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేస్తామని ఒకపక్క ఉత్తర్వులు ఇచ్చి ఇంకొకపక్క వారి నాయకులు కార్యకర్తలు చేత దివ్యాంగులను వృద్ధులను మంచాలపై వేసికొని సచివాలయాలకు మోసుకొని పోయి తెలుగుదేశం పార్టీపై సోషల్ మీడియాలో, వారి సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటన్నిటిని ప్రజలు, పెన్షనర్లు గమనించాలన్నారు.

సచివాలయం సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేయాలని దివ్యాంగులకు, మంచంలో ఉన్న రోగులకు మరియు వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి సచివాలయంలో ఉన్న కార్యదర్శులు అందరికీ లాగిన్ ఇచ్చి ప్రతి సచివాలయానికి సెర్ఫ్ ద్వారా ఖజానా నుండి డబ్బు జమ చేయడం జరిగిందని , ఆ డబ్బులు డ్రా చేసి లాగిన్ ఇచ్చిన సెక్రటరీలందరూ వచ్చిన పెన్షన్ దారులందరూ ఇబ్బంది పడకుండా పంపిణీ చేయాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ కొన్ని సచివాలయాలలో అడ్మిన్ ఒక్కరే డబ్బంతా తన దగ్గరే పెట్టుకుని ఆయనే పెన్షన్లు పంపిణీ చేయడంతో పెన్షన్ ఇవ్వడం ఆలస్యం అవుతుందని ఇళ్ల వద్ద ఇవ్వాల్సిన దివ్యాంగులకు రోగులకు పెన్షన్లు ఆలస్యంగా అందడం మా దృష్టికి వచ్చిందని అందుకని మేము సచివాలయాలకు వెళ్లి ఈ విషయాలను సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి ప్రశ్నించామని, ఇకమీదట సెక్రటరీలు అందరూ ఈ పెన్షన్లు పంపిణీ చేసి పెన్షన్లు ఇబ్బంది పడకుండా చేయాలని కోరామని, అలా చేయని పక్షంలో ఎలక్షన్ కమిషన్ కి, ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని , వాలంటీర్లు ఈ ప్రక్రియలో పాల్గొంటే ఖచ్చితంగా ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ కస్తూరి గురవయ్య, గూడూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి.అబ్దుల్ రహీం, తెలుగు యువత నాయకులు వేముల సునీల్, అల్లం వెంకట సాయి, అరవ పార్వతయ్య, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు అసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## అందరూ ఒకటై రాజ్యాంగాన్ని కాపాడుకుందాం.

- జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇంచార్జ్ , బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవి వర్మ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,**
మరోసారి భాజపా ప్రభుత్వం కేంద్రంలో అధికారంలోకి వచ్చిందంటే రాజ్యాంగాన్ని సైతం మారుస్తానన్నడంలో సందేహం లేదని., అందరూ ఒకటై రాజ్యాంగాన్ని కాపాడుకోవచ్చని జాతీయ మాల మహానాడు పినపాక నియోజకవర్గ ఇన్చార్జి బూర్గంపాడు మండల అధ్యక్షులు పిల్లి రవివర్మ, జిల్లా ఉద్యోగుల సంఘం నాయకులు పుట్టి శ్రీను లు పేర్కొన్నారు. జాతీయ కార్యదర్శి బైరి రమేష్, మాల మహానాడు రాష్ట్ర అధ్యక్షులు పిల్లి సుధాకర్, రాష్ట్ర నాయకులు సత్యనారాయణ, నాగరాజ్ , వెన్న రాజు లు చేపట్టిన రాజ్యాంగ రక్షణ యాత్ర గురువారం కొత్తగూడెం కు చేరుకుంది. యాత్రకు స్వాగతం పలికి జిల్లా కేంద్రమైన కొత్తగూడెం పోస్ట్ ఆఫీస్ కూడలి నందు గల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ విగ్రహానికి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వాసు మల్ల సుందర్రావు, జిల్లా నాయకులు రవీందర్, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ ఎడెళ్ల గణపతి , రమణ మూర్తి ఆధ్వర్యంలో ఘనంగా నివాళులర్పించారు. అనంతరం వారు మాట్లాడుతూ భాజపా ప్రభుత్వం అనుసరిస్తున్న విద్వేష రాజకీయాలు కార్పొరేట్ ఆర్థిక విధానాల వల్ల సామాన్య ప్రజల జీవనం దుర్భరంగా మారిందని ఆవేదన వ్యక్తం చేశారు. మరోసారి అధికారం దక్కించుకోవాలని లక్ష్యంతో భాజపా మతం పేరుతో రాజకీయాలు చేస్తుందని ఆరోపించారు. కేంద్రం ప్రజలను కులాలు, మతాలుగా విభజించి మనువాదాన్ని అమలు చేస్తుందని విమర్శించారు ఏప్రిల్ 8 న హైదరాబాదులో నిర్వహించే రథయాత్ర ముగింపు సభకు పెద్ద ఎత్తున తరలిరావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో దారా చిరంజీవి, వరుణ్, శ్రీను, సత్యనారాయణ, వరప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

## భద్రాద్రి రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు సీతమ్మ తల్లికి సారే సమర్పించారు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,**
భద్రాద్రి రామయ్య సన్నిధిలో ఈనెల 17 న జరగనున్న సీతారాముల కళ్యాణ మహోత్సవానికి రెండు తెలుగు రాష్ట్రాల నుంచి వెల్లువగా మహిళా భక్తులు భద్రాచలం చేరుకొని కోటి గోటి తలంబ్రాలను సమర్పిస్తున్నారు. భక్తి శ్రద్ధలతో శ్రీరామ నామం జపిస్తూ వడ్లను గోటితో వలసి కోటి గోటి తలంబ్రాలను సమకూర్చి భద్రాద్రి రామయ్యకు సమర్పిస్తున్నారు.ఖమ్మం కు చెందిన శ్రీ లక్ష్మీ బాలాజీ సేవా సమితి భక్తి బృందం ఆధ్వర్యంలో 200 మంది మహిళలు భద్రాద్రి రామయ్యకు కోటి గోటి తలంబ్రాలు సీతమ్మ తల్లికి సారే సమర్పించారు. గత మూడు సంవత్సరాల నుంచి భక్తితో గోటి కోటి తలంబ్రాలు తయారు చేసి స్వామివారి కళ్యాణానికి అందజేస్తున్నామని తెలిపారు.

## నూతన వధువు వరుణ్ణి ఆశీర్వదించి కాంగ్రెస్ పార్టీ నాయకులు



**చేగుంట. ఏప్రిల్ 04 (సీ కే న్యూస్ )** మెదక్ జిల్లా తూప్రాన్ మున్సిపాలిటీ పోతురాజు పల్లి కమాన్ వాస్తవ్యులు సీనియర్ నాయకులు సుగునాల నారాయణచారి సులోచన కుమారుడు శ్రీనివాస్ చారి తో రమ్యశ్రీ (భవాని) లతో జరిగిన వివాహ మహోత్సవ వేడుకకు మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. మెదక్ జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు బుడ్డ భాగ్యరాజ్ , సీనియర్ నాయకులు జగ్గన్నగారి దామోదర్ రెడ్డి,ఐలయ్యయాదవ్,న్యాయవాదులు శ్రీనివాస్ గారు, అశోక్, మల్లేష్ యాదవ్, శ్రీనివాస్ యాదవ్, ప్రజా ప్రతినిధులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

## నిశ్చితార్థ వేడుకకు హాజరైన కాంగ్రెస్ నాయకులు



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 4,( సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ )**తల్లాడ మండలంలోని అన్నారుగూడెం గ్రామానికి చెందిన కాలంగి వీరయ్య, కృష్ణవేణి దంపతుల కుమార్తె మానస నిశ్చితార్థ వేడుక గురువారం గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు, గ్రామ అభివృద్ధి కమిటీ చైర్మన్ మారెళ్ళ మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ తాళ్ల జోసెఫ్ హాజరై అక్షింతలు వేసి దీవించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట నాయకులు యల్లంకి వెంకటేశ్వరరావు, మారెళ్ళ కోటేశ్వరరావు తదితరులు ఉన్నారు.

## భాగ్యనగర్ కేఫ్ ను ప్రారంభించిన మాజీ కార్పొరేటర్ సామా తిరుపతి రెడ్డి



**సికె న్యూస్ ప్రతినిధి ( రాజ్ కుమార్)** హయత్ నగర్ లోని హైవే బావర్చి ఎదురుగా భాగ్యనగర్ కేఫ్ ను ప్రారంభి ంచడం జరిగింది ముఖ్యఅతిథిగా మాజీ కార్పొరేటర్ సామ తిరుమల్ రెడ్డి రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు గజ్జి భాస్కర్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు భాగ్యనగర్ కేఫ్ ప్రోపరేటర్ బాలు ,సంపత్ మాట్లాడుతూ దగ్గర జాఫర్ చాయ్, దమ్ చాయ్, కాఫీ అన్ని రకాల వెరైటీస్ లభించును అని ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని భాగస్వాములు కావాలని కోరుకుంటున్నానము

## బ్రిలియంట్ విద్యార్థికి ఏ ఎస్ పి అభినందనలు.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,**ఇటీవల ప్రకటించిన సైనిక్ మరియు నవోదయ ఫలితాలలో సీట్ సాధించిన బ్రిలియంట్ విద్యార్థి కె నేత్ర నిఖిల్ ని భద్రాచలం అసిస్టెంట్ సూపర్డెంట్ ఆఫ్ పోలీస్ పంకజ్ పరితోష్ అభినందించారు .

మారుమూల ఏజెన్సీ ప్రాంతం అయిన సారపాక లో విద్యార్థులకు కార్పోరేట్ స్థాయి విద్య నందిస్తూ వారిని జాతీయ స్థాయి పోటీ పరీక్షలకు సిద్ధం చేస్తూ ఉజ్వల భవిష్యత్ ఉన్నతికి కృషిచేస్తున్న బ్రిలియంట్ విద్యా సంస్థ ఈ ఏజెన్సీలో వుండడం ఎంతో హర్షణీయం అని పంకజ్ పరితోష్ అన్నారు.

మా కుమారుడు నేత్ర నిఖిల్ సైనిక్ మరియు నవోదయ లోను సీట్లు సాధించేలా కృషిచేసిన బి ఎన్ ఆర్ సార్ కి బ్రిలియంట్ విద్యా సంస్థ ల కు తల్లిదండ్రులుగా కాటి నవీన్ కుమార్, పల్లవి లు జీవితాంతం ఋణపడి వుంటామని తెలియజేశారు.

## విద్యా కాషాయికరణను వ్యతిరేకిద్దాం..

- శాస్త్రీయ విద్య విధానం కై ఉద్యమించాలి.
- మతోన్మాద శక్తులపై సమరశీల స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో ఉద్యమించండి.
- నూతన జాతీయ విద్యా విధానాన్ని రద్దు చేయాలి.
- కొత్తగూడెం జిల్లా కేంద్రంగా జేఎన్టియు యూనివర్సిటీని ఏర్పాటు చేయాలి.
- ఏఐఎస్ఎఫ్ జిల్లా సమావేశంలో రాష్ట్ర సహాయ కార్యదర్శి రామకృష్ణ.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,**కొత్తగూడెం : కేంద్ర ప్రభుత్వం ప్రోత్సాహంతో బిజెపి అనుబంధ ఆర్ఎస్ఎస్ మతోన్మాద శక్తులు పై ఆనాటి స్వాతంత్ర పోరాట స్ఫూర్తితో విద్యార్థులు పోరాటాలకు సిద్ధం కావాలని ఏఐఎస్ఎఫ్ రాష్ట్ర సహాయ కార్యదర్శి ఇటికాల రామకృష్ణ పిలుపునిచ్చారు. శేషగిరి భవన్లో ఏఐఎస్ఎఫ్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా సమితి సమావేశం జిల్లా అధ్యక్షులు జర్పుల ఉపేందర్ అధ్యక్షతన గురువారం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన రామకృష్ణ మాట్లాడుతూ కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి విద్యను కార్పొరేట్ సంస్థలకు అప్పజెప్పాలని చూస్తుందని ప్రభుత్వ విశ్వవిద్యాలయాలను నిర్వీర్యం చేసే అందుకే విదేశీ విశ్వవిద్యాలయాలకు అనుమతి ఇచ్చిందని స్వదేశంలో కూడా ఆదాని అంబానీ టాటా లాంటి కార్పొరేట్ సంస్థలకు విశ్వ విద్యాలయాలు పెట్టుకునేందుకు వెసులుబాటు కల్పించిందన్నారు. ఈ విధానాలు ప్రభుత్వ విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని విమర్శించారు. విద్యను కాషాయీకరణ వైపు తీసుకువెళుతూ శాస్త్రీయమైన ఆలోచనలను. శాస్త్రీయ విద్యను దూరం చేసే అందుకే మత భావాల గల పాఠ్యాంశాలను జాతీయ నూతన విద్యా విధానం పేరుతోను తీసుకొస్తున్నారన్నారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొస్తున్న విద్యా వ్యతిరేక సంస్కరణను విధానాలకు వ్యతిరేకంగా చైతన్యం గల ఏఐఎస్ఎఫ్ నాయకత్వంలో విద్యార్థులు ఉద్యమించాల్సిన అవసరం ఉందని అన్నారు. నేడు దేశంలో నూతన విద్యావిధానం పేరుతో యూనివర్శిటీల స్వయం ప్రతిపత్తి దెబ్బ తీసే ప్రయత్నం చేస్తున్నారు. యూనివర్శిటి లను మూడు ,నాలుగు.
రకాలుగా విభజన చేసి విద్యను మరింత కార్పోరేటీ కరణ, ప్రైవేటీకరణ, కమర్షియలైజ్, కాషాయికరణ చేస్తుంది అని అన్నారు. ఈ విధానాలు ప్రభుత్వం విద్య వ్యవస్థను ధ్వంసం చేయడానికి తీసుకుంటున్న చర్యలని వారి విమర్శించారు. కేంద్రీయ విశ్వ విద్యాలయాలలో ఆరెస్సెస్ ఎజెండా అమలుకు బిజెపి ప్రయత్నం చేస్తుందని,ఆరెస్సెస్ నేపథ్యం ఉన్నవారినే యూనివర్శిటీలలో నియమాకాలు చేస్తుందని అన్నారు. కేంద్ర బడ్జెట్లో విద్యారంగానికి కనీసం 10 శాతం బడ్జెట్ కేటాయింపులు చేయకుండా, జిడిపిలో 6 శాతం నిధులు కేటాయించకుండా ఎలా నూతన విద్యావిధానం అమలు చేస్తారని ఆయన ప్రశ్నించారు. నూతన విద్యావిధానం ,విశ్వ విద్యాలయాల ఫండ్ కట్స్, ఫెలోషిప్స్ ఇవ్వకపోవడం,ఖాళీలు భర్తీ చేయకుండా ఉండడం, యూనివర్శిటీలలో ప్రజాస్వామ్య వాతావరణం లేకుండా చేయడంపై ఉద్యమించాలని అన్నారు కేఎస్ఎమ్ కళాశాలను అప్గ్రేడ్ చేసి జెఎన్టియు యూనివర్సిటీగా ఏర్పాటు ఏర్పాటు చేయాలన్నారు టెక్నికల్ కోర్సులు పెంచి జిల్లా పరిధిలోని విద్యార్థులకు అవకాశాలు కల్పించాలని కోరారు కాకతీయ యూనివర్సిటీ అనుబంధంగా ఉన్న కేఎస్ఎమ్ కళాశాలను జేఎన్టియు యూనివర్సిటీగా ఏర్పాటు చేయడం వలన ఈ జిల్లాలో ఉన్నటువంటి గిరిజన విద్యార్థులకు మరింత విద్య అవకాశాలు ఉంటాయన్నారు. జేఎన్టీయూ కళాశాలకు ఏర్పాటుకు కావాల్సిన వసతులు అన్నీ కూడా ఉన్నాయన్నారు రాష్ట్ర ప్రభుత్వం స్పందించి జెఎన్టియు యూనివర్సిటీ ఏర్పాటుకు దృష్టి సారించాలని ఆయన కోరారు ఈ కార్యక్రమంలో ఏఐఎస్ఎఫ్ జిల్లా ప్రధాన కార్యదర్శి ఎస్ కే పహీం, జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ హరీష్, ఆఫీస్ బేరర్స్ అజిత్, వంశీ, షాహిద్, పవన్ సాయి, జిల్లా నాయకులు రణధీర్, రాజు, శిరీష, సింధు, అను, నవ్య తదితరులు పాల్గొన్నారు.

## రైతులు పండించిన వరి ధాన్యాన్ని మద్దతు ధరకే అమ్ముకోవాలి.



- వలిగొండ ఎమ్మార్వో శ్రీనివాస్ రెడ్డి.

**సి కె న్యూస్ వలిగొండ మండలం ప్రతినిధి బాలరాజు ఏప్రిల్ 4.** యాదాద్రి భువనగిరి జిల్లా వలిగొండ మండల పరిధిలోని వెల్వేర్తి. నరసాయిగూడెం. లింగరాజు పల్లి. గ్రామాలలో ఈరోజు వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించిన ఎమ్మార్వో. శ్రీనివాస్ రెడ్డి. ఏ పి ఎమ్ జానీ సారు. రవీందర్ పంచాయతీ సెక్రెటరీ నరేందర్ . ఏఈఓ సాయి. వెల్వర్తి మహిళా సంఘం సభ్యులు అధ్యక్షురాలు ఎడవెల్లి పోచమ్మ. సభ్యురాలు పల్లె వాణి. బూడిద శ్రీలత. కల్మూరి నరసింహ. నర్సాయిగూడెం మహిళా సంఘం సభ్యులు అధ్యక్షులు మాదాని రోజా పసల రాణి పసల శ్రీదేవి. సింగాని పర్వతమ్మ పసల బాల రవి లింగరాజు పల్లి మహిళా సంఘం సభ్యురాలు అధ్యక్షులు రైతులు.పాల్గొన్నారు. ఎమ్మార్వో మాట్లాడుతూ.ప్రభుత్వం ఇచ్చే మద్దతు ధరకే అమ్ముకోవాలని దళారులను నమ్మి మోసపోవద్దని రైతులతో మాట్లాడినారు.

# ఘనంగా గ్రాడ్యుయేషన్ డే

- విద్యార్థులు ఉన్నత చదువులు చదువుతూ ముందుకు వెళ్లాలి
- ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణ రావు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 04:**హుజూర్ నగర్ పట్టణంలోని శ్రీ చైతన్య టెక్నో స్కూల్లో ప్రాథమిక విద్యను పూర్తి చేసుకుని ఉన్నత విద్యకు వెళ్తున్న ఐదో తరగతి విద్యార్థులకు గ్రాడ్యుయేషన్ డే ను గురువారం ఘనంగా నిర్వహించారు. విద్యార్థులకు పై తరగతులకు మంచి అనుభూతిని ఇవ్వాలనే ఉద్దేశంతో గ్రాడ్యుయేషన్ డే నిర్వహించినట్టు ప్రిన్సిపాల్ పోసాని వెంకటరమణారావు అన్నారు. విద్యార్థులు ఉన్నతి తరగతిలో చదువుతూ ఎంచుకున్న లక్ష్యాలను సాధించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. కార్యక్రమంలో ప్రైమరీ ఇంచార్జ్ నాగ కన్య, ఉపాధ్యాయులు నాగ మల్లేశ్వరి, ఉమామహేశ్వరి, వెంకటేశ్వర్లు, గౌసియా, నసీమా, నాగలక్ష్మి, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

# శ్రీరామ గాయత్రి ఆలయాన్ని సందర్శించిన ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు.

- ఆలయంపై సూర్య రథములో గల శ్రీ గాయత్రీ దేవి అదీష్టాపన.



**సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,**
భద్రాచలం పట్టణంలోని చర్ల రోడ్ రాజుపేట నందు గల శ్రీరామ గాయత్రి ఆలయాన్ని గురువారం భద్రాచలం శాసన సభ్యులు డా. తెల్లం వెంకట్రావు సందర్శించారు. ఇటీవల ఆలయంపై సూర్య రథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించారు. అలాగే శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులు చేపట్టేందుకు సంకల్పించారు. కాగా గురువారం సూర్యరథములో గల శ్రీగాయత్రీ దేవి అధీష్టించిన సందర్భంగా ఆలయంలో ఏర్పాటు చేసిన పూజాది కార్యక్రమంలో ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు పాల్గొని అమ్మవారిని దర్శించుకున్నారు. శ్రీ గాయత్రోపాసకులు, ఆలయ అధ్యక్షులు ఎమ్. రామ బ్రహ్మచారి ఎమ్మెల్యే తెల్లంను శాలువాతో సత్కరించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే డా. తెల్లం వెంకట్రావు మాట్లాడుతూ అమ్మవారి కృపాకటాక్షాలు ప్రతి ఒక్కరిపై ఉండాలని, ప్రతి ఒక్కరు ఆయురారోగ్యాలతో, అష్టశ్వర్యాలతో ఉండాలని ఆకాక్షించారు. అనంతరం ఆలయ అధ్యక్షులు రామ బ్రహ్మచారి మాట్లాడుతూ ఆలయంలో చేపట్టనున్న శిల్పకళ, యాగశాల, అన్నదాన వసతి హాలు నిర్మాణం తదితర పనులకు భక్తులు విరాళాలు అందించి అమ్మవారి కృపకు పాత్రులు కావాలని వారు కోరారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాన్ని ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు ప్రారంభించారు. పలువురు భక్తులు అన్న ప్రసాదాలను స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపాధ్యక్షులు పూనెం వీరభద్రం, సెక్రటరీ కడియం శ్రీను, జాయింట్ సెక్రటరీ గోవర్ధన వెంకటేశ్వరరావు, జాయింట్ సెక్రటరీ మామిడి వీరభద్రంతో పాటు ప్రముఖ పురోహితులు కాకరాల శర్మ తదితరులు పాల్గొన్నారు.

# సంక్షేమ పథకాలు కొనసాగాలంటే జగన్మోహన్ రెడ్డిసీఎం కావాలి



**04ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)** గురువారం ఒంగోలు లో ని స్థానిక 50వ డివిజన్ పరిధిలోని నేతాజీ కాలనీ నందు మహిళలతో మమేకం స్త్రీ శక్తి తో శచీదేవి ప్రతి గడపకు తిరుగుతూ స్థానిక ప్రజల సమస్యలను తెలుసుకుంటూ ఇప్పటివరకు డివిజన్లో జరిగిన అభివృద్ధి పనులు గురించి వివరిస్తూ జరగాల్సిన పనుల గురించి తెలుసుకొని వీలైనంత త్వరగా పూర్తి చేస్తామని అదేవిధంగా గౌరవనీయులు మన ముఖ్యమంత్రి వర్యులైన శ్రీ జగన్మోహన్ రెడ్డి పేద బడుగు బలహీన వర్గాలకు అందిస్తున్న నవరత్న పథకాల గురించి వివరిస్తూ ఈ పథకాలన్నీ కొనసాగాలంటే మరల మన ఒంగోలు నియోజకవర్గానికి శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి,శాసనసభ్యులు గా జగన్ మోహన్ రెడ్డి సీఎం గా గెలుపొందించుకొని తద్వారా మరలా ముఖ్యమంత్రిగా జగన్మోహన్ రెడ్డి గారిని ఎన్ను కోవాల్సిన బాధ్యత మన మీద ఉందని ప్రజలకు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ గారు, డివిజన్ అధ్యక్షులు,మరియు స్థానిక నాయకులు కార్యకర్తలు వాసాన్న అభిమానులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ కూలీల సమస్యలు పరిష్కరించుకుంటే ఆందోళన తప్పదు: దండు ఆదినారాయణ



**ఖమ్మం / తల్లాడ ఏప్రిల్ 4 సీకే న్యూస్ ప్రతినిధి విజయ్ :** ఉపాధి హామీ పథకంలో పనిచేస్తున్న కూలీలకు రెండు నెలలు గడుస్తున్నా కూలి డబ్బులు రాక ఇబ్బంది పడుతున్నారని అదేవిధంగా పనిచేసే ప్రదేశాల్లో కనీస సౌకర్యాలు లేక ఇబ్బంది పడుతున్న అధికారులు పట్టించుకోవడంలేదని అధికారులు వెంటనే స్పందించి వారి సమస్యలు పరిష్కారం చేయకపోతే మండల కార్యాలయాలు ముట్టడిస్తామని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం బికేఎంయు ఖమ్మం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ దండు ఆదినారాయణ హెచ్చరించారు. తల్లాడ లో ఉపాధి కూలీల సమావేశం ఓర్సు రమేష్ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉపాధి కూలీల పట్ల నరేంద్ర మోడీ ప్రభుత్వం సవతి తల్లి ప్రేమ చూపిస్తుందని,కూలీలు పనులు చేసే నెల గడుస్తున్నా వారికి డబ్బులు ఎందుకు ఇవ్వటం లేదని ప్రశ్నించారు. ఉపాధి హామీ పథకానికి ఇవ్వవలసిన నిధుల్లో కోత పెట్టి ఉపాధి హామీ పథకాన్ని తీసేయడానికి మోడీ ప్రభుత్వం ప్రయత్నం చేస్తుందని, వచ్చే ఎన్నికల్లో మోడీని ఓడించాలని లేదంటే ఉపాధి హామీ పథకం కూడా ఉండదని ఆయన కూలీలకు విజ్ఞప్తి చేశారు. ఉపాధి హామీ కూలీలకు కనీస వేతనం 600 రూపాయలు ఇయ్యాలని,పనిచేసే ప్రదేశంలో టెంట్ ప్రాథమిక వైద్య సౌకర్యం మంచినీళ్లు ఇవ్వాలని గ్యాస్ ఆలవేన్స్ ఇవ్వాలని, పలుగుతట్ట, పారా మంచినీళ్లకు, డబ్బులు ఇవ్వాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించినట్లుగా ఒక్కొక్క ఉపాధి కూలీకి సంవత్సరానికి ?12,000 ఇవ్వాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ఉపాధి కూలీల పట్ల ఉపాధి హామీ పథకం పట్ల మోడీ నిర్లక్ష్యంగా వ్యవహరిస్తే వచ్చే ఎన్నికల్లో గుణపాఠం తప్పదు అని హెచ్చరించారు. అసలే ధరల మీద కూలీలు ఇబ్బంది పడుతుంటే మూలిగే నక్క మీద తాటి పండు చందంగా ప్రజలను ఇబ్బందులు పెడుతూ పాలన సాగిస్తున్నారని,కూలీలకు డబ్బులు ఇవ్వలేని దుర్మార్గమైన స్థితిలో మోడీ ప్రభుత్వం ఉందని ఆయన విమర్శించారు. ప్రజా సమస్యల పరిష్కారానికి ఉద్యమానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. మహిళా సమైక్య జిల్లా డివిజన్ నాయకులు ఎస్కే రంజాన్బి మాట్లాడుతూ ఉపాధి హామీ పథకంలో ఎక్కువగా మహిళల పని చేస్తున్నారని మహిళల పట్ల మోడీకి చిత్తశుద్ధి లేదని ఆమె విమర్శించారు రానున్న కాలంలో మహిళలందరూ ఐక్యంగా ఉపాధి హామీ పథకాన్ని కాపాడుకోవడానికి పోరాడాలని పిలుపునిచ్చారు. అనంతరం తల్లాడ ఉపాధి హామీ కూలి సంఘం కమిటీని బి కే యం యు ఏర్పాటు చేయడం జరిగింది. అధ్యక్షురాలుగా తాటికొండ లీలావతి కార్యదర్శి గా ఎస్కే మున్ని,సహాయ కార్యదర్శిగా కృష్ణవేణి, కోశాధికారిగా ఎస్కే సలీమా,సన్నీ, మౌనిక, భూలక్ష్మి,లింగయ్యలు ఎన్నుకున్నారు

# పువ్వాడ ఉదయ నగర్ సర్వే నెంబర్ 192 లో భూదందాలు

- ఇందిరమ్మ ఇళ్లలో కూడా మాయ
- 2009లో జారీ చేసిన పట్టా , ప్లాట్ నెంబర్ 253
- 2017 లో ఇదే నెంబర్ తో మరో పట్టా జారీ
- జిల్లాలో జరిగిన భూ అక్రమాలపై నిజ నిర్ధారణ కమిటీని వేయాలి

**సీకే న్యూస్ ప్రతినిధి :**గురువారం ఖమ్మం ప్రెస్ క్లబ్ లో జరిగిన విలేకరుల సమావేశంలో ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర స్టీరింగ్ కమిటీ చైర్మన్ డాక్టర్ కె వి కృష్ణారావు మాట్లాడుతూ గత ప్రభుత్వం బీఆర్ఎస్ పాలనలో పువ్వాడ ఉదయ నగర్ 192 సర్వే నెంబర్ లో అనేక భూదందాలు కొనసాగిన విషయమై అనేక కథనాలు వెలుగు చూస్తున్నప్పటికీ , ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వం వీటిపై ఎలాంటి చర్యలు తీసుకోకపోవడం విస్మయాన్ని కలిగిస్తోందని , దివంగత ముఖ్యమంత్రి డాక్టర్ రాజశేఖర్ రెడ్డి ప్రతిష్టాత్మక పథకం ఇందిరమ్మ కింద జారీ చేసిన ఇళ్ల విషయంలో కూడా బీఆర్ఎస్ హయాంలో మాయ చేశారని ఆరోపించారు . ఎన్నికల సమయంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు హామీలు ఇచ్చిన విధంగా అనేక భూ అక్రమాలపై నిస్పక్షపాత విచారణ నిర్వహించి , దోషులకు శిక్షిస్తామని , ఆ భూములను స్వాధీనం చేసుకొని , నిజమైన లబ్ధిదారులకు అందజేస్తామని చెప్పిన విషయాన్ని గుర్తు చేశారు . ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో ముఖ్యంగా జిల్లా కేంద్రం , జిల్లా కేంద్రం చుట్టుపక్కల జరిగిన భూభాగోతంపై అనుకున్న విధంగా కాంగ్రెస్ ప్రభుత్వం , అధికారులు వేగంగా కదలడం లేదనే విమర్శలు వస్తున్నాయని పేర్కొన్నారు. మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్ అండదండలతో ఆయన పిఏ కిరణ్ అనేక విషయాలలో తల దూర్చి , షాడో మంత్రిగా పేరుగాంచారని , ఇలా అనేక ఆరోపణలు, విమర్శలు ఉన్నప్పటికీ ప్రస్తుత మంత్రులు అధికారులు ఈ విషయంపై ఎలాంటి కార్యాచరణ చేపట్టారు ? అనేది స్పష్టం చేయాలన్నారు. పీఏ కిరణ్ కన్ను సన లో పువ్వాడ ఉదయ నగర్ సర్పంచ్ రవి , ఆయన సోదరుడు రాంబాబు పువ్వాడ ఉదయ్ నగర్ లో అనేక భూములను కబ్జా చేయడంతో పాటు వాటిని అమ్ముకొని , నిజమైన పేద లబ్ధిదారులకు అన్యాయం చేశారని ఆరోపించారు. ఈ విషయమై అనేక పత్రికలలో ఎన్నో కథనాలు వచ్చినప్పటికీ అధికారులు వీటిపై దృష్టి సారించినట్లు కనిపించడం లేదన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వం పోయి కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చినప్పటికీ వీరి దందాలు పువ్వాడ ఉదయ నగర్ లో ఇంకా కొనసాగుతుండటం గర్హనీయమన్నారు. ఇందిరమ్మ ఇళ్ల విషయంలో కూడా వీరి మాయ , వీళ్ల అక్రమాలకు పరాకాష్ట అని దుయ్యబట్టారు. ఖమ్మం జిల్లాలో జరిగిన ఇటువంటి అనేక భూ అక్రమాలపై నిజాయితీగాన కమిటీ వేయాలని డాక్టర్ కె.వి. కృష్ణారావు డిమాండ్ చేశారు. 2009లో తాడోజు నాగమణి (భర్త వెంకటాచారి) ప్లాట్ నెంబర్ ఏ / 253 తో , సర్వే నెంబర్ 192 లో ఇందిరమ్మ ఇళ్ల పట్టాను తీసుకున్నారు. కాగా , ఇదే ఇంటి నెంబర్ తో 2017 లో అనగా బీఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో వేరే వారి పేరును చేర్చారు. ఇక్కడ వారు నిర్మాణం కూడా సాగించారు. ఈ విషయమై అర్బన్ తాసిల్దార్ తో పాటు ఎంపీడీవోలు , ఆర్డీవోలు , సీ పీ, జిల్లా కలెక్టర్ కు సైతం ఫిర్యాదు చేసినప్పటికీ ఫలితం దక్కలేదన్నారు. కొత్త ప్రభుత్వం కొత్త మంత్రుల హయాంలోనైనా తనకు న్యాయం జరుగుతుందని నమ్ముతున్నట్లు బాధితుడు తాడోజు వెంకటాచారి ప్రెస్ క్లబ్ లో ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో ఎల్ హెచ్ పి ఎస్ రాష్ట్ర కార్యదర్శి బానోతు భద్రు నాయక్ , ఎస్సీ, ఎస్టీ ,బీసీ , మైనార్టీ ప్రజా సంఘాల ఐక్యవేదిక కన్వీనర్ షేక్. నజీమా , సావిత్రి మాత సైన్యం జిల్లా కన్వీనర్ ఉపేంద్రబాయి లు మాట్లాడుతూ ఈ భూ అక్ర మాల వెనుక అధికారుల పాత్ర పై కూడా విచారణ నిర్వహించి , వారిపై శాఖా పరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. అమాయకంగా పట్టాలు పొందిన పేద వర్గాలకు అన్యాయం జరగకుండా , వారూ నిరాశ్రయులు కాకుండా నిజమైన లబ్ధిదాలను గుర్తించి , స్వాధీనం చేసుకుంటున్న ప్లాట్ల ను వారికి కేటాయించి , న్యాయం చేయాలని కోరారు. ఈ విలేకరుల సమావేశంలో ఐక్యవేదిక కో - కన్వీనర్ రవీందర్ నాయక్ తదితరులు పాల్గొన్నారు.




# ఆర్ఎంపీ వైద్యులు రమేష్ బాబు మృతి



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 04:**మఠంపల్లి మండల కేంద్రంలో ని ఆర్ఎంపీ డాక్టర్ పోలవరపు రమేష్ బాబు వయసు (80) సంవత్సరాలు గురువారం సాయంత్రం నాలుగు గంటలకు హైదరాబాద్ లో మృతి చెందారని కుటుంబ సభ్యులు తెలిపారు. మఠంపల్లి మండల కేంద్రంలో సుమారుగా 40 సంవత్సరాల నుండి వారు వైద్య సేవలు అందించారని గతంలో ఆయనకు బ్రెయిన్ ఆపరేషన్ జరిగింది. అయినా కూడా కొంతకాలం ప్రజలకు వైద్య సేవలు అందించారు. ఈ మధ్యకాలంలో శరీరం సహకరించక ఇంటి వద్దనే రెస్ట్ తీసుకుంటూ ఉన్నారనీ గురువారం తుది శ్వాస విడిచారనీ కుటుంబ సభ్యులు తెలిపారు. ఎన్నో ఏళ్ల నుండి వైద్య సేవలు అందించిన ఆర్ఎంపీ డాక్టర్ రమేష్ బాబు మరణంతో మఠంపల్లిలో విచాద ఛాయలు అలుముకున్నాయి.

# విశ్రాంత వ్యాయామ ఉద్యోగి శౌరెడ్డి గుండెపోటుతో మృతి

**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 04 :**మట్టి నుండి వచ్చిన శరీరము చివరికి మట్టిలోనే కలుస్తుందని శుభవార్త దేవాలయ విచారణ గురువులు ఫాదర్ మార్టిన్ పసల అన్నారు. మఠంపల్లి మాజీ సర్పంచ్ గాద పాపిరెడ్డి మూడవ కుమారుడు అయినా శౌరెడ్డి ఉన్నత చదువులు చదివి వ్యాయామ ఉపాధ్యాయులుగా నల్లగొండ ప్రభుత్వ డైట్ కళాశాలలో ఉద్యోగం చేస్తూ రిటైర్డ్ అయ్యారు. ఆయన నల్లగొండ ఆర్సిఎం విచారణలో ప్రార్థనలో ఉండగా బుధవారం హఠాత్తుగా గుండెపోటు రావడంతో హైదరాబాదులోని ప్రైవేట్ హాస్పిటల్ కు కుటుంబ సభ్యులు తరలించారు. ఆయన చికిత్స పొందుతూ హాస్పిటల్ లో తుది శ్వాస విడిచారు. శౌరెడ్డి స్వగ్రామం మఠంపల్లి కాగా కుటుంబ సభ్యులు స్వగ్రామానికి తీసుకువచ్చి శుభవార్త దేవాలయంలో ఫాదర్ మార్టిన్ పసల ప్రత్యేక ప్రార్థనలు చేసి అనంతరం వారు మాట్లాడుతూ శౌరెడ్డి ఇది నిర్వహణలో



ఉండగా ఎందరో విద్యార్థులను వ్యాయామ ఉపాధ్యాయులుగా తీర్చిదిద్దడంలో ఆయన చాటి అని ఆయన ఆత్మ మన మధ్యలో లేకపోయినా ఆయన ఆశయాలు ఎందరి జీవితాలలో వెలుగులు నింపాయని అన్నారు. తదనంతరం కుటుంబ సభ్యులు స్నేహితులు మాట్లాడుతూ గాదె పాపిరెడ్డి కుటుంబంలో నలుగురు కుమారులు కూడా ప్రజలతో కలివిడిగా మమేకం అయ్యారని వారు మన మధ్యలో లేకపోవడం చాలా బాధాకరమని అన్నారు. ఆయన పార్థివ దేహాన్ని కుటుంబ సభ్యులు స్నేహితులు బంధుమిత్రులు ప్రత్యేక ప్రార్థనల అనంతరం మఠంపల్లి ఆర్.సి.యం సమాధులలో భూస్థాపితం చేశారు. ఇట్టి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల విచారణకు చెందిన ఫాదర్స్ సిస్టర్స్ కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

# అంగన్వాడీ సెంటర్లో చిన్నారి అశ్రిత జన్మదిన వేడుకలు



**సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 04:** సూర్య పేట జిల్లా మఠంపల్లి మండలంలోని
మఠంపల్లి మండలం బక్కమంతుల గూడెం సెక్టార్ పరిధిలోని కొత్త దొనబండ తండా గ్రామ పంచాయతీ అంగన్వాడి సెంటర్లో అంగన్వాడి టీచర్ సంతోషి కుమారి ఆధ్వర్యంలో ఓ పత్రిక రిపోర్టర్ బానోతు పాండు నాయక్ ఉమాదేవి ల కూతురు బానోతు ఆశ్రిత రెండోవ పుట్టిన రోజు వేడుకలు మహిళలు పిల్లల సమక్షంలో ఘనంగా నిర్వహించి,కెక్ కట్ చేసి పిల్లలకు మహిళలకు స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా అంగన్వాడీ టీచర్ సంతోషి కుమారి మాట్లాడుతూ అంగన్వాడీ కేంద్రంలో అన్నప్రసన్న, పుట్టిన రోజు, అక్షరాభ్యాసం, శ్రీమంతం వేడుకలు అందరూ నిర్వహించుకోవాలని, బాలింతలు, గర్భిణీ స్త్రీలు పోషకాహారం తీసుకోవాలి సూచించారు. ఈ కార్యక్రమంలో ఆశా వర్కర్ లక్ష్మి, ఆయా సక్రి, మహిళలు తదితరులు పాల్గొన్నారు.

# గంజాయి నిర్మూలనలో పటిష్టంగా నిర్వీర్యం చేస్తున్నాము.

రాహుల్ హెగ్డే ఐపిఎస్, ఎస్పి సూర్యాపేట జిల్లా.



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 04:గంజాయి నిర్మూలన, వాటి మూలాలను తొలగించడం కోసం జిల్లా పోలీసు శాఖ పటిష్టంగా పని చేస్తున్నదనీ జిల్లా ఎస్పీ రాహుల్ హెగ్డే అన్నారు. గంజాయి సరఫరా జరగకుండా పూర్తి స్థాయిలో నిఘా ఉంచి గత మూడు సంవత్సరాల్లో జిల్లా వ్యాప్తంగా 166 కేసులు నమోదు చేసి 4258.53 కేజీ ల గంజాయి స్వాధీనం చేసుకుని 424 మంది నిందితుల పై కేసులు నమోదు చేశామని, వీరిలో 8 మంది పై పిడి యాక్ట్ నమోదు చేశాం అని గెజిట్ నోటిఫికేషన్ నంబర్ డిఎల్-33004/1999 తేదీ16/1/2015 మినిస్ట్రీ ఆఫ్ ఫైనాన్స్ గౌట్ ఆఫ్ ఇండియా న్యూ డెల్లి వారి ఉత్తర్వు ల మేరకు, కోర్టుల నుండి సీసీ నంబర్స్ పొందిన కేసుల్లో సీజ్ చేసిన గంజాయిని సూర్యాపేట జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ అధ్వర్యంలో నిర్వీర్యం చేస్తున్నాము అన్నారు.

గంజాయిని నిర్వీర్యం చేయడంలో భాగంగా కోర్టుల నుండి సీసీ నంబర్స్ పొందిన 59 కేసుల్లో స్వాధీనం లో ఉన్న 1367.58 కేజీ ల గంజాయిని నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల చట్టం ఎన్ డి పి ఎస్ యాక్ట్ ప్రకారం సూర్యాపేట జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ వారు 2022 సం.లో 1367.58 కేజీ ల గంజాయి నిర్వీర్యం చేయడం జరిగినది అన్నారు.

2023, 24 సంవత్సరాల్లో దర్యాప్తు పూర్తి చేసి కోర్టు సీసీ నంబర్స్ పొందిన మరో 84 కేసుల్లో స్వాధీనంలో ఉన్న 2743.16 కేజీ ల గంజాయిని నిర్వీర్యం చేయాలని సూర్యాపేట జిల్లా డ్రగ్ డిస్పోజల్ కమిటీ నిర్ణయం పై నార్కోటిక్ డ్రగ్స్ మరియు సైకోట్రోపిక్ పదార్థాల చట్టం, పర్యావరణ సంస్థల నిభందనల ప్రకారం వాతావరణం కాలుష్యం కాకుండా జాగ్రత్తలు తీసుకుని పర్యావరణానికి, వన్య ప్రాణులకు, ప్రజల ఆరోగ్యాలకు హని కలగకుండా ఉండాలని మై హోమ్ సిమెంట్ సంస్థ నందు కల ఆధునిక పరికరము (మెకానిజం) కలిగిన ఫ్యాక్టరీ వ్యర్థాలు నాశనం చేయు అధునాతన యంత్రము ఇన్సినరేటర్ కలదని తెలుసుకుని ఎస్పీ అభ్యర్థన మేరకు మై హోమ్ సంస్థ వారు అట్టి గంజాయిని వాతావరణ కాలుష్యం జరగకుండా ఇన్సినరేటర్ ద్వారా ప్రభుత్వ అధికారులైన పంచుల సమక్ష్యంలో, జిల్లా అధనపు ఎస్పీ అడ్మిన్, డిసిఆర్బి డిఎస్పి, కోదాడ డిఎస్పి, కోదాడ సర్కిల్ ఇన్స్పెక్టర్, మేళ్లచెరువు ఎస్ఐ ల సమక్షంలో 2743.16 కేజీ ల గంజాయిని ధ్వంస%శీ% చేయటం జరిగినది అన్నారు. ఇట్టి గంజా నిర్వీర్యం ప్రక్రియ అంతయు చట్టమునకు లోబడి నిర్వహించడం జరిగినది అన్నారు.

సమాజానికి హనికలిగించే గంజాయి నిర్వీర్యం చేయడం పట్ల ప్రజలను తప్పు దోవ పట్టించేలా, తప్పుడు సమాచారాన్ని ప్రచారం చేయడం కోసం ఎవరైనా ప్రయత్నిస్తే అలాంటి వారిపై చట్టపరమైన చర్యలు ఉంటాయని ఎస్పి తెలిపినారు.

## మృతుల కుటుంబాలకు ఆర్థిక సహాయం అందజేసిన తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్

ఆత్మకూరు ఎం ఏప్రిల్ 4: మండల కేంద్రానికి చెందిన యువజన కాంగ్రెస్ నాయకులు ఆరె నరేష్ గారి తండ్రి ఆరె శంకరయ్య గారు మరియు కొండపల్లి సాంబ గారి నానమ్మ కొండపల్లి ఎల్లమ్మ గారు అనారోగ్యంతో మరణించడం జరిగింది.వారి పార్థీవ దేహానికి తాజా మాజీ సర్పంచ్ జన్నాయికోడె నగేష్ గారు పూలమాలలు వేసి నివాళులు అర్పించడం జరిగింది అనంతరం మృతుల కుటుంబాలకు 5000 వేల రూపాయల ఆర్థిక సహకారాన్ని అందించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు ఈ కార్యక్రమంలో నాయకులు కొండపల్లి ముత్యాలు,రంగ శ్రీను,చెరుకు శ్రీను,ఎలిమినేటి మురళి,ఆరె వెంకన్న,శ్రీకాంత్,తొండల అనిల్, బూడిద మహేష్, కానుకుంట్ల మహేష్,నారబోయిన రాజు,లోడి మహేష్,వీరసర్పు నరహరి,గట్టు శివ,ఆరె మహేష్,నవీన్, సోలేమెన్ తదితరులు పాల్గొన్నారు..

## మర్రిపూడి నుండి పొదిలి ఆర్ %డ% బి రహదారి గోతులామైయం....?

మర్చి మాసం పోయిన మైనర్ పనులు చేయని ఆర్ అండ్ శాఖ



04ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య)మండల కేంద్రమైనా మర్రిపూడి నుండి పొదిలి వెళ్లే ఆర్ అండ్ బి రహదారి మైనర్ రిపేర్ పనులు చేయడంలో కొండపి %=డ దీ% శాఖ అధికారులు నిర్లక్ష్య వైఖరి ప్రదర్శిస్తున్నారని మండల ప్రజలు ఆరోపిస్తున్నారు,మార్చి మాస%శీ% వెళ్లి పోయినప్పటికీ రిపేర్ పనులు చేయకపోవడంతోఅనుమానాలువ్యక్తమవుతున్నాయి,పనులు చేయకుండానే బిల్లులు మార్చుకున్నారా అన్న అనుమానం లేకపోలేదు ప్రతి సంవత్సరం సంబంధిత శాఖ అధికారులు ఆగమేఘాల మీద మార్చి నెలలోనే రిపేర్ పనులు చేయించడం ఆనవాయితీ అయితే ఈ ఏడాది మార్చిలో రిపేర్ పనులు చేయకపోవడంతో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి,రహదారి మధ్యలోనే లోతైన గుంతలు ఉండడంతో వాహన రాకపోకల్ల సమయంలో ఇబ్బందికరంగా మారింది రాత్రి సమయాల్లో ఈ గుంటల కారణంగా ప్రమాదాలు జరిగిన సందర్భాలు కూడా కోకోలలుగా ఉన్నాయి,ఏది ఏమైనా పట్టికి కొండపి %=డ దీ% శాఖ అధికారులు స్పందించి గుంటలను పూడ్చే పనులు చేయాల్సిన బాధ్యత ఎంతైనా ఉందని మండల ప్రజలు కోరుతున్నారు,

## పలు శుభకార్యాల్లో పాల్గొన్న చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి



చారిటబుల్ ట్రస్ట్ అధినేత్రి గాదెల సుధారాణి రత్న ప్రభాకర్ రెడ్డి



సీ కే న్యూస్ ప్రతినిధి,కొల్లాపూర్:కొల్లాపూర్ మండలం మాచినేనిపల్లి గ్రామానికి చెందిన బరిగెల వెంకటస్వామి - అలివేల ల ఆహ్వానం మేరకు వారి అబ్బాయి బరిగెల శివకుమార్ - లక్ష్మి (మంజుల) వారి వివాహ వేడుకలో పాల్గొని అక్షింతలు వేసి నూతన వధూవరులను నిండు నూరేళ్ళ పిల్లాపాపలతో కలకాలం సుఖ సంతోషాలతో ఉండాలని ఆమె ఆశీర్వదించారు తదనంతరం కొల్లాపూర్ పట్టణ కేంద్రంలోని లోటస్ ఫంక్షన్ హాల్ లో విజయలక్ష్మి గోపాల్ రెడ్డి ల కుమారుడు దివాన్ శ్రీ రెడ్డి డోలారోహణ కార్యక్రమంలో పాల్గొని అక్షింతలు వేసి నిండు నూరేళ్లు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు అలాగే చిన్నంబావి మండలం పెద్దమర్ గ్రామానికి చెందిన శ్రీధర్ రెడ్డి నూతన గృహప్రవేశం మరియు కూతురు పుష్పాలంకరణ కార్యక్రమంలో పాల్గొన్ని అక్షతలు వేసి నిండు నూరేళ్ళ చల్లగా ఉండాలి ఆమె వారిని ఆశీర్వదించడం జరిగింది ఈ కార్యక్రమంలో వనపర్తి జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు శ్రీలత రెడ్డి కూడా పాల్గొన్నారు అనంతరం చిన్నంబావి మండల కేంద్రంలో ఎంపీపీ సోమేశ్వరమ్మ తిమ్మారెడ్డి ల నూతన గణేష్ వెంచర్లు నూతనంగా సాయిబాబా గుడి నిర్మాణ కార్యక్రమంలో పాల్గొని స్వామివారికి ప్రత్యేక పూజలు చేయడం జరిగింది అన్ని కార్యక్రమాలలో పాల్గొని నియోజకవర్గ ప్రజలు చల్లగా ఉండాలని కోరుకోవడం జరిగినది ఈ కార్యక్రమంలో గాదెల రత్న ప్రభాకర్ రెడ్డి అనుచరులు తదితరులు పాల్గొన్నారు



## జన్మదిన వేడుకల్లో పాల్గొన్న టీజేయూ అధ్యక్షులు షానూర్



సి కె న్యూస్ ఆత్మకూర్ ఎం రిపోర్టర్ షేక్ అజీజ్ :సీనియర్ పాత్రికేయులు,తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ గోపరాజు వెంకన్న మనవరాలు తన్వి శ్రీ పుట్టినరోజు వేడుకలు స్థానిక వివేర హోటల్లో ఘనంగా నిర్వహించారు. ఈ వేడుకల్లో తెలంగాణ జర్నలిస్ట్ యూనియన్ యాదాద్రి భువనగిరి జిల్లా అధ్యక్షులు మహమ్మద్. షానుర్ బాబా పాల్గొని చిన్నారిని ఆశీర్వదించారు.

ఈ కార్యక్రమంలో తెలంగాణ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మొహమ్మద్ కాజా ఫస్యుద్దీన్ ,జిల్లా గౌరవ అధ్యక్షులు చిన్నబత్తిని మత్యస్ ,జిల్లా ప్రచార కార్యదర్శి బైరపాక సీరిల్, భువ నగిరి పట్టణ అధ్యక్షులు శ్రీనివాసులు మరియు జిల్లా కార్యవర్గ సభ్యులు గుర్రాల శివ తదితరులు పాల్గొన్నారు.

## సంక్షేమ పథకాలు గురించి ప్రజలకు వివరించాలి

యమ్ యల్ ఏ బాలినేని శ్రీనివాసులురెడ్డి



04 ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )

గురువారం మాజీ మంత్రివర్యులు మరియు ఒంగోలు శాసనసభ్యులైన శ్రీ బాలినేని శ్రీనివాస రెడ్డి స్థానిక 28వ డివిజన్ కు సంబంధించిన కార్పొరేటర్ మరియు డివిజన్ అధ్యక్షులు, కన్వీనర్లు, గృహసారథులు, ముఖ్య నాయకులు, కార్యకర్తలతో సమావేశం నిర్వహించి రాబోయే ఎన్నికల కోసం అందరూ ప్రతి ఓటర్ ను వ్యక్తిగతంగా కలిసి జగన్మోహన్ రెడ్డి అమలు చేస్తున్నటువంటి సంక్షేమ పథకాల గురించి వివరించి ఈ పథకాలు పూర్తిగా కొనసాగాలి అంటే మనం జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా చేసుకోవాలని మన పార్టీ సింబల్ అయినటువంటి ఫ్యాను గుర్తును ప్రతి ఒక్కరికి తెలియచేసి ఫ్యాను గుర్తుపై ఓటు వేయించాలని అదేవిధంగా మన డివిజన్లో జరిగినటువంటి అభివృద్ధి పనులను ప్రతి ఓటరు కు తెలియజేయాలని, జగన్మోహన్ రెడ్డి నాయకత్వంలోని మన వైస్సార్ సీపీ ప్రభుత్వం వస్తేనే వాలంటీర్ వ్యవస్థ కొనసాగుతుందని తెలియజేయాలని తెలియజేశారు.

## థ బీట్ బ్రేస్ట్ జుంబా సెంటర్ ప్రారంభోత్సవం

● అమ్మాయిలకు మరియు చిన్నపిల్లలకు మాత్రమే



సి కె న్యూస్ ప్రతినిధి (రాజ్ కుమార్)సైదాబాద్ లక్ష్మీ నగర్ లోనే ది బీట్ బ్రెస్ట్ జుంబా సెంటర్ ను ప్రారంభించడం జరిగింది ప్రోప్రేటర్ సోనీ మాట్లాడుతూ మా ది బీట్ బ్రెస్ట్ జుంబా సెంటర్లో జుంబా, యోగ, కార్డియో వెయిట్ లాస్ ఫిట్నెస్ సదుపాయం కలదు గత 13 సంవత్సరాల అనుభవాల ట్రైనర్ చే ట్రైనింగ్ ఇవ్వబడును ఇట్టి అవకాశం ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు

## ప్రభుత్వం వెంటనే విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలి

బంజారా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:వెల్ఫేర్ హాస్టల్లో చదువుతున్న విద్యార్థులకు ఫీజు రియంబర్స్మెంట్ విడుదల చేయాలని ఎడ్యుకేషన్ ప్రిన్సిపల్ సెక్రెటరీ ని నేషనల్ బంజారా మిషన్ ఇండియా మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా అధ్యక్షులు రవి రాజ్ రాథోడ్ కోరారు రియంబర్స్మెంట్, స్కాలర్షిప్స్ రూపాలు 5600 కోట్లకు పైగా పెండింగ్ ఉన్నాయన్నారు వీటిని విడుదల చేయకపోవడంతో డిగ్రీ పీజీ లతో పాటు వివిధ కోర్సులు పూర్తి చేసిన విద్యార్థులకు ఆయా కాలేజీ యాజమాన్యాలు సర్టిఫికెట్స్ ఇవ్వడం లేదన్నారు. దాంతో విద్యార్థులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, మంగళవారం ఒక ప్రకటనతో నేషనల్ బంజారా మిషన్ ఇండియా నేతలు ఒక ప్రకటనలో తెలిపారు. 14 ఏళ్లుగా కోస్మెటిక్ ఛార్జీలు పెంచడం లేదని బాలికలకు నెలకు 75,బాలురకు రూపాయలు 50 మాత్రమే చెల్లిస్తున్నారు అని వివరించారు

## హత్య నా జారీ పడ్డాడా?

● విచారణ లో తేలుస్తం హుజూర్ నగర్ పోలీస్



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) మార్చి 04:హుజూర్ నగర్ మండలం దొంగలు దొబ్బ అమరవరం గ్రామాల మధ్య హనుమంతుల గూడెం గ్రామానికి చెందిన లక్ష్మీనారాయణ అనే వ్యక్తి బైక్ పై నుండి పొలాలలో జారిపడి మృతి చెందాడని స్థానికుల సమాచారం ఆలస్యంగా వెలుగు చూసిన ఘటనతో శరీరం కుళ్లిపోయి ఉండడంతో పలు అనుమానాలకు దారితీస్తుంది ఏది ఏమైనా విచారణలో తేలుతుందని హుజూర్నగర్ పోలీస్ వారు కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

## బిఆర్ఎస్ నుంచి ముఖ్యమంత్రి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి భారీగా చేరికలు



సి కె న్యూస్ మేడ్చల్ మల్కాజ్గిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్:కుత్బుల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ మేయర్ కొలన్ నీలా గోపాల్ రెడ్డి దంపతులు మరియు 10 మంది కార్పొరేటర్లు ఈరోజు బి ఆర్ ఎస్ పార్టీకి రాజీనామా చేసి మేడ్చల్ మల్కాజ్ గిరి జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సింగిరెడ్డి హరి వర్ధన్ రెడ్డి, మల్కాజ్ గిరి పార్లమెంటు ఇంచార్జ్ మైనంపల్లి హన్మంత రావు, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి,కుత్బుల్లాపూర్, కూకట్ పల్లి నియోజకవర్గాల ఇంఛార్జ్ లు కొలన్ హన్మంత రెడ్డి, బండి రమేష్,టిపిసిసి జనరల్ సెక్రటరీ నర్సారెడ్డి భూపతిరెడ్డి, నిజాంపేట్ మున్సిపల్ కార్పొరేషన్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొలన్ రాజశేఖరరెడ్డి గార్ల ఆధ్వర్యంలో రాష్ట్ర ముఖ్యమంత్రి,టిపిసిసి అధ్యక్షులు శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారి సమక్షంలో కాంగ్రెస్ పార్టీ లోకి చేరారు. వారిని పార్టీ లోకి ఆహ్వానించిన ముఖ్యమంత్రి శ్రీ ఎనుముల రేవంత్ రెడ్డి గారు పార్టీ బలోపేతానికి కృషి చేసి రాబోయే పార్లమెంటు ఎన్నికలలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి శ్రీమతి పట్నం సునీత మహేందర్ రెడ్డి గారిని భారీ మెజార్టీతో గెలిపించాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# ఐటీ శాఖ మంత్రి శ్రీధర్ బాబు ఆదేశాలతో సాగు నీరు విడుదల

సి.కె. న్యూస్ మంథని ఇంచార్జ్ (జ్యోతికుమార్ కన్నూరి) ఏప్రిల్ 4: రామగిరి, ముత్తారం, మంథని మండలాల పరిధిలో ఎండల తీవ్రత పెరిగి వరి పొలాలు ఎండిపోయే పరిస్థితులు వచ్చే అవకాశం ఉండటంతో ఐటి మరియు పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు ఆదేశాల మేరకు గురువారం కమాన్ పూర్ మండలం గుండారం రిజర్వాయర్ వద్ద స్థానిక ప్రజాప్రతినిధులు గేట్లు ఎత్తి డి83 కెనాల్ ద్వారా నీటిని దిగువకు విడుదల చేశారు. ఆయకట్టు పరిధిలోని చివరి గుంట వరకు పంట పొలాలన్నిటిని కాపాడాలని శ్రీధర్ బాబు సంబంధిత ఇరిగేషన్ అధికారులకు ఆదేశాలు ఇవ్వడంతో గేట్లు తెరిచి నీళ్ల ఇవ్వడం జరిగినదని వారు పేర్కొన్నారు. సాగు నీరు అందక పొలాలు ఎండిపోతాయని రైతులెవరూ అధైర్యపడవద్దని సాగు నీటి విషయంలో మంత్రి శ్రీధర్ బాబు ఎప్పటికప్పుడు అధికారులతో చర్చిస్తున్నారని అవసరమైనప్పుడల్లా నీటి విడుదల కొనసాగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో రామగిరి ఎంపిపి ఆరెల్లి దేవక్క కొమురయ్యగౌడ్, మంథని మున్సిపల్ చైర్మన్ పెంద్రు రమ,వైస్ ఛైర్మన్ శ్రీపతి బానయ్య, కిసాన్ సెల్ జిల్లా అధ్యక్షుడు సురేందర్ రెడ్డి, మంథని నియోజకవర్గం యూత్ కాంగ్రెస్ ఇంచార్జ్ బర్ల శ్రీనివాస్, మాజీ జెడ్పిటిసి గంట వెంకటరమణరెడ్డి, మాజీ సర్పంచ్ బుద్ధార్తి బుచ్చన్న, రామగిరి మండల సోషల్ మీడియా ఇన్ఛార్జి సిద్ధం మురళీకృష్ణ, కల్వచర్ల ఉపసర్పంచ్ కనకయ్య, మంథని మున్సిపల్ కౌన్సిలర్ వీకే రవి, చెవుల వినోద్, రైతులు, నాయకులు పాల్గొన్నారు.



# మల్కాజిగిరి ఎంపీ సునితా మహేందర్ రెడ్డి గెలుపు లక్ష్యంగా పని చేద్దాం

టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్



సీకే న్యూస్ మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా స్టాఫ్ రిపోర్టర్ రంజిత్: మేడ్చల్ నియోజకవర్గంలోని కీసర మండల కాంగ్రెస్ పార్టీ ఆద్వర్యంలో పలువురు బీఆర్ఎస్ నాయకులు కాంగ్రెస్ పార్టీ లో చేరారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిధిగా టీపీసీసీ ఉపాధ్యక్షులు మేడ్చల్ నియోజకవర్గం కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ తోటకూర వజ్రేష్ యాదవ్ గారు విచ్చేసి కీసర మండల బీఆర్ఎస్ పార్టీ ప్రధాన కార్యదర్శి నారాయణ మరియు కీసర మాజీ ఎంపిపి సుజాత గారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలో కి ఆహ్వానించారు. వీరితోపాటు కీసర,అంకిరెడ్డిపల్లి గ్రామాల నుండి పెద్ద ఎత్తున కాంగ్రెస్ పార్టీలోకి చేరారు. ఈ సందర్భంగా వజ్రేష్ యాదవ్ మాట్లాడుతూ రాష్ట్రంలో త్వరలో బీఆర్ఎస్ పార్టీ ఖాళీ అవడం ఖాయమన్నారు.మల్కాజిగిరి పార్లమెంట్ కాంగ్రెస్ అభ్యర్థి పట్నం సునితా మహేందర్ రెడ్డి గారి గెలుపు లక్ష్యం గా పని చేసి భారీ మెజారిటీతో గెలిపిద్దామన్నారు.ఈ కార్యక్రమం లో కీసర మండల్ కాంగ్రెస్ పార్టీ కోళ్ల కృష్ణ యాదవ్, ప్రధాన రాముడి విజయ్ రెడ్డి,కీసర మండల్ గ్రామం కాంగ్రెస్ పార్టీ,అధ్యక్షులు,ప్రధాన,కార్యదర్శిలు,సర్పంచులు,ఎంపీటీసీలు,మాజీ ప్రజాప్రతినిధులు,నాయకులు కార్యకర్తలుపాల్గొన్నారు,

# నూతన వధూవరులకు వివాహ శుభాకాంక్షలు తెలియజేసిన

● మండల పార్టీ అధ్యక్షుడు ముస్క శ్రీనివాస్ రెడ్డి



సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి (రామయ్య) ఏప్రిల్ 04:అనంతగిరి మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలోని కొండమడుగుల నరేష్ అక్షన వివాహ మహోత్సవ కార్యక్రమంలో అనంతగిరి మండలం పార్టీ అధ్యక్షులు ముస్క శ్రీనివాసరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ బుర్ర సుధారాణి పుల్లారెడ్డి లు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి శుభాకాంక్షలు తెలియజేశారు ఇట్టి కార్యక్రమంలో వర్కింగ్ ప్రెసిడెంట్ బాబు నాయక్ కిసాన్ సెల్ ఉపాధ్యక్షులు గుర్రం వెంకటరెడ్డి మాజీ సర్పంచ్ ముత్తినేని కోటేశ్వరరావు గ్రామ శాఖ అధ్యక్షులు కోటేశ్వరరావుపి ఎ సి యస్ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ మాజీ ఉపసర్పంచ్ కృష్ణ రేవంత్ యువసేన అధ్యక్షులు సురేష్ దుడ్డెల వెంకటేశ్వర్లు నరేష్ మీసాల లక్ష్మీనారాయణ నీలంబ్రవు ఖాసిం నరేష్ రోజా శోభన్ తదితరులు నూతన వధూవరులను ఆశీర్వదించారు.

# వడి యారం లో .ఇఫ్తార్ విందు లొ పాల్గొన్న : చెరుకు శ్రీనివాస్ రెడ్డి, ఎంపీపీ శ్రీనివాస్



చేగుంట ఏప్రిల్ 04 ( సీ కే న్యూస్ )మెదక్ జిల్లా చేగుంట మండలం వడియారం గ్రామం లొ ముస్లిం నిర్వహించిన ఇఫ్తార్ విందు లొ పాల్గొన్న దుబ్బాక కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి , చేగుంట ఎంపీపీ మసుల శ్రీనివాస్,తాను మాట్లాడుతూ ముస్లిం సోదరులు ఎంతో పవిత్రంగా నిర్వహించే రంజాన్ మాసం లొ ఉండే ఉపవాసాల్లో తాను పాల్గునడం చాలా అదృష్టం గా భావిస్తున్నాను అని మరియు ఇఫ్తార్ విందు మత సామరస్యానికి పత్రిక అని అన్నారు , ఈ కార్యక్రమంలో చెగుంట మండల అధ్యక్షులు వడ్ల నవీన్ కుమార్,, ఓబీసీ సెల్ అధ్యక్షులు అన్నం ఆంజనేయులు, ఎస్సి సెల్ అధ్యక్షులు స్టాలిన్ నర్సిములు, , ఆగమయ్యా,రాంపూర్ మాజీ సర్పంచ్ కాషాబోయిన భాస్కర్,చౌదరి శ్రీనివాస్,చేగుంట నాయకులు వెంగల్ రావు, సంద్రుగు శ్రీకాంత్, సాయికుమార్ గౌడ్, సాబేర్, నదీం, సద్దాం,పబ్బ నగేష్ గుప్తా, అంజగౌడ్, జగన్ గౌడ్,మహేష్ తదితరులు పాల్గొన్నారు

# దర్శి టీడీపీ అభ్యర్థి గొట్టిపాటి లక్ష్మి పరిచయ కార్యక్రమం

04ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య ) గురువారం రాత్రి ప్రకాశం జిల్లా దర్శి నియోజకవర్గం నందు తెలుగుదేశం పార్టీ ఏమ్మెల్యే అభ్యర్థి శ్రీ గొట్టిపాటి లక్ష్మి ని ప్రజలకు పరిచయ కార్యక్రమంచేసారు



ఈ పరిచయం కార్యక్రమానికి ఉమ్మడి ప్రకాశం జిల్లా టిడిపి, జనసేన మరియు బీజేపీ నాయకులతో కలిసి పాల్గొన్న టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బీజేపీ పార్టీల ఏమ్మెల్యే అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్దన్ రావు ఒంగోలు ఎంపీ అభ్యర్థి మాగుంట శ్రీనివాసులు రెడ్డి నాయకులు పాల్గొన్నారు

# రిటర్నింగ్ అధికారులు మరియు సహాయ రిటర్నింగ్ అధికారులు పూర్తి బాధ్యతగా, ఎన్నికల మార్గదర్శకాల హ్యాండ్ బుక్ మేరకు సమన్వయంతో విధులు నిర్వర్తించాలి

ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర

తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి



తిరుపతి, ఏప్రిల్04: రిటర్నింగ్ అధికారులు, అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులు వారి విధులను అప్రమత్తంగా ఎన్నికల కమిషన్ మార్గదర్శకాల మేరకు తూ.చా తప్పకుండా నిర్వర్తించాలని ఇంఛార్జి కలెక్టర్ ధ్యానచంద్ర హెచ్ఎం పేర్కొన్నారు. గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాల్ నందు ఇంఛార్జి కలెక్టర్ ఆధ్వర్యంలో జిల్లాలోని ఏడు అసెంబ్లీ నియోజకవర్గాల రిటర్నింగ్ అధికారులు మరియు అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారులకు, సంబంధిత నోడల్ అధికారులతో కలిసి రిటర్నింగ్ అధికారులు, సహాయ రిటర్నింగ్ అధికారులకు వారి బాధ్యతలపై, నామినేషన్ల ప్రక్రియపై శిక్షణ కార్యక్రమం నిర్వహించి అవగాహన కల్పించి దిశా నిర్దేశం చేశారు.

తిరుపతి జిల్లాలో ఎన్నికల విధులలో పాల్గొంటున్న అధికారులు ఎంతో బాధ్యతగా సమన్వయంతో విధులు నిర్వర్తించాలని ఎన్నికల విధులు గతంలో నిర్వర్తించిన అనుభవం ఉన్నా కూడా ప్రతిసారి కొత్తగా ఎన్నికలను చూడాలని, రిటర్నింగ్ అధికారి హ్యాండ్ బుక్ ఎన్నికల మార్గదర్శకాలను పూర్తిగా అవగాహన చేసుకుని తదనగుణంగా ఎన్నికల విధులు నిర్వర్తించాలని ఎలాంటి అలసత్వం ఉండరాదని ఎన్నికల నిర్వహణ ఒక టీం వర్క్ అని పూర్తి సమన్వయంతో విధులు చేపట్టాలని సూచించారు. ఏప్రిల్ 18న సార్వత్రిక ఎన్నికలు 2024 నోటిఫికేషన్ ఇవ్వవలసి ఉంటుందని సదరు కాపీని రిటర్నింగ్ ఆఫీసర్ కార్యాలయం నందు, ఏఆర్ఓ, గ్రామపంచాయతీ, వార్డు సచివాలయం, ఎంపీడీవో కార్యాలయాల్లో ప్రదర్శించాల్సి ఉంటుందని తెలిపారు. పోస్టల్ బ్యాలెట్ రిక్వైర్మెంట్స్, ఈవీఎం లు పై పూర్తి అవగాహన కలిగి ఉండాలని సూచించారు. డిస్ట్రిబ్యూషన్ మరియు రిసెప్షన్ సెంటర్ల ఏర్పాటు కొరకు పూర్తి ప్రణాళిక సిద్ధంగా ఉండాలని సూచించారు. ప్రతి సహాయ రిటర్నింగ్ అధికారి వారి పరిధిలోని ఎస్ హెచ్ ఓ తో ఎప్పటికప్పుడు సమన్వయం చేసుకోవాలని, అలాగే రిటర్నింగ్ అధికారులు వారి పరిధిలోని డీఎస్పి తదితర పోలీస్ అధికారులతో ఎప్పటికప్పుడు సమన్వయపరచుకొని చెక్ పోస్టు నందు సీజ్ చేసిన మొత్తం లిక్కర్ నగదు డ్రగ్స్ తదితర అంశాలపై వివరాలు, ఎఫ్ఎస్టి, ఎస్ఎస్టి బృందాలు సీజ్ చేసిన వాటిని సంబంధిత నియోజకవర్గ అసిస్టెంట్ ఎక్స్పెండిచర్ అబ్జర్వర్ లు సంబంధిత రిటర్నింగ్ అధికారుల ద్వారా జిల్లా ఎక్స్పెండిచర్ నోడల్ అధికారికి పంపేలా ఒకే రకమైన సమాచారం అందుబాటులో ఉండేలా సమన్వయం చేసుకోవాలని సూచించారు. ఏప్రిల్ 12వ తేదీన ఈవిఎం ర్యాండమైజేషన్ ఉంటుందని, సదరు స్ట్రాంగ్ రూమ్ వద్ద ఈవీఎం భద్రపరచు ప్రాంతంలో తగినంత బందోబస్తు ఉండేలా చూసుకోవాలని తెలిపారు. ప్రిసైడింగ్ అధికారులు, సహాయ ప్రిసైడింగ్ అధికారులకు నియోజకవర్గస్థాయిలో త్వరలో శిక్షణ ఇవ్వాల్సి ఉంటుందని తెలిపారు. నామినేషన్ల ప్రక్రియ పూర్తిస్థాయి అవగాహనతో చేపట్టాలని ఆదేశించారు. పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాల కల్పన నిబంధనల మేరకు పూర్తిస్థాయిలో ఉండేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని తెలిపారు. ప్రతి అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి వారి పరిధిలోని పోలింగ్ కేంద్రాలలో కనీస మౌలిక సదుపాయాలు ఉన్నాయా లేదా అని చెక్ చేసుకోవాలని, ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎన్నికలను విజయవంతం చేయడంలో భాగస్వాములు కావాలని కోరారు. ఈ శిక్షణ కార్యక్రమంలో స్మార్ట్ సిటీ జీఎం చంద్రమౌళి గారు అందరికీ అవగాహన కల్పించారు.

ఈ కార్యక్రమంలో డిఆర్ఓ పెంచల కిషోర్, ఈఆర్ఓ లు మున్సిపల్ కమిషనర్ తిరుపతి అదితి సింగ్, కిరణ్ కుమార్, నిశాంత్ రెడ్డి, నరసింహులు, జిల్లా నోడల్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# ఆలేరులో పలు వివాహాలకు హాజరైన సిపిఎం భువనగిరి పార్లమెంటు అభ్యర్థి ఎండి జహంగీర్

సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 04:గురువారం రోజున ఆలేరు పట్టణంలో జరిగిన పలు వివాహ శుభకార్యాలకు సిపిఎం భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి ఎండి జహంగీర్ గారు దొంతిరి సోమిరెడ్డి ఫంక్షన్ హాల్ లో ఎస్ఎఫ్ఐ మండల అధ్యక్షుడు కందుల నాగరాజు సోదరి వివాహానికి అదేవిధంగా ఇమ్మిడి నరసింహారెడ్డి ఫంక్షన్ హాల్ లో శర్బనాపురం మాజీ సర్పంచ్ సైదాపురం నరసయ్య కుమారుడు నరేష్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి కల్లూరి మల్లేశం పిఎసిఎస్ మాజీ డైరెక్టర్ మోరిగాడి చంద్రశేఖర్ సిపిఎం జిల్లా నాయకులు ఎం ఏ ఇక్బాల్ డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి గడ్డం వెంకటేష్ ఎస్ఎఫ్ఐ మండల కార్యదర్శి కాసుల నరేష్ కందుల నాగరాజు కంతి విక్రం వెంకటేష్ రాజు శివ తదితరులు పాల్గొన్నారు



# పగడయ్య పదవి విరమణ చేగుంట ఆరోగ్య కేంద్రంలో ఘనంగా నిర్వహించారు

చేగుంట ఏప్రిల్ 04 (సీ కే న్యూస్ )మెదక్ జిల్లా చేగుంట మండల కేంద్రంలో చేగుంట ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఉత్తమ ఫార్మసిస్ట్ గా పేరుందిన పడగయ్య గారికి పదవి విరమణ కార్యక్రమం నిర్వహించడం జరిగింది.

ఈ కార్యక్రమంలో హాస్పిటల్ డాక్టర్ అనిల్ కుమార్, హాస్పిటల్ స్టాఫ్, నర్సులు, ల్యాబ్ టెక్నీషియన్స్, వివిధ గ్రామాల ఆశా వర్కర్లు అందరూ ఈ కార్యక్రమంలో పాల్గొనడం జరిగింది. పడగయ్య గారు మాట్లాడుతూ డాక్టర్ వృత్తి సమాజంలో ఎంతో నైపుణ్యంతో కూడినది వచ్చిన పేషెంట్లను సరిగా చూసి వారికి సరైన మందులు ఇచ్చినప్పుడే పేషెంట్ లో వచ్చే సంతోషానికి డాక్టర్ సంతోష పడతాడు.






మనం అందరం కలిసికట్టుగా పనిచేసి హాస్పిటల్ ని ఎంతో అభివృద్ధి చెందాలని అందరినీ కోరారు.

డాక్టర్ అనిల్ కుమార్ గారు మాట్లాడుతూ %ఎతీ% పడగయ్య గారు ఇక్కడికి వచ్చినప్పటి నుంచి నాతో అందరితో ఇప్పుడు అతను నాకెంతో బాధాకరంగా ఉన్నది. అని అన్నారు

# తుక్క గూడలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు హాజరు కావాలి

● పిఏసి యస్ డైరెక్టర్ బోడుపూడి సత్యనారాయణ.

సికె న్యూస్ సూర్యాపేట జిల్లా ప్రతినిధి రామయ్య ఏప్రిల్ 04 అనంతగిరి మండల పరిధిలోని వివిధ గ్రామాలకు చెందిన కాంగ్రెస్ నాయకులకు పార్టీ కార్యకర్తలు ఈనెల 6వ తారీఖున తుక్కగుడాలో జరగబోయే కాంగ్రెస్ పార్టీ బహిరంగ సభకు హాజరుకావాలని పీ ఏ సీ యాస్ డైరెక్టర్ బోడపూడి సత్యనారాయణ కోరారు. ఈ కార్యక్రమానికి ఎంపీపీ, జడ్పిటిసి, అన్ని గ్రామాల గ్రామ శాఖ అధ్యక్షులు ,మాజీ సర్పంచులు ,ఎంపీటీసీలు, సింగిల్ విండో చైర్మన్లు, మండల కమిటీ సభ్యులు, అనుబంధ సంఘాల కమిటీ సభ్యులు ,ముఖ్య కార్యకర్తలు అందరూ హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరారు.



# ఘనంగా ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్థంతి...

● ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలి...ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్






సి కే న్యూస్ (సంపత్) ఏప్రిల్ 04:ఛత్రపతి శివాజీ మహారాజ్ ఆశయాలను కొనసాగించాలని, ప్రతి ఒక్కరూ ఆయన చూపిన బాటలో నడవాలని ఆలేరు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మణ్ నాయక్ అన్నారు.బుధవారం స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ విభాగం మమత అధ్వర్యంలో ఛత్రపతి శివాజీ మహారాజ్ వర్ధంతి ఘనంగా నిర్వహించారు.ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలోకళాశాల సిబ్బంది వెంకటేశం,రాజు,జై పాల్, నంద కుమార్, మల్లేశం,ముత్యాలు,రేవతి, అనురాధ ,బాలరాజు తదితరులు పాల్గొన్నారు.

# నూతన వధూవరులకు పొంగులేటి ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదం

సికె న్యూస్ ప్రతినిధి,కూసుమంచి/ఖమ్మం రూరల్ కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి పలు కొత్త జంటలను ఆశీర్వదించారు. గురువారం హైదరాబాద్ నుంచి వచ్చిన ఆయనకు నాయకన్ గూడెం టోల్ ప్లాజా వద్ద కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. నాయక న్ గూడెంలో లిక్కి వెంకటేశ్వర్లు కుమారుడు ప్రదీప్ వివాహ వేడుకకు హాజరై కొత్తజంట ను ఆశీర్వదించారు. ఇదే గ్రామంలో అనారోగ్య%శీ%తో బాధపడుతున్న జహంగీర్ తల్లిని, పెరిక సింగారంలో అజ్మీరా మంగ్యాను పరామర్శించారు. అజ్మీరా దీప్లా కుమార్తె కల్యాణానికి హాజరై నూతన వధూవరులను దీవించారు. ఖమ్మం రూరల్ మండలం లో టీసీ వీ ఫంక్షన్ హాల్ లో కూసుమంచి మండలం కొత్తూరుకు చెందిన ముసుగుల వెంకటరెడ్డి కుమార్తెను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# జిల్లాలో శిశు మరణాలు అరికట్టాలి. కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,

ఐ డి ఓ సి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ప్రియాంక అలా అధ్యక్షతన శిశు మరణాల సమీక్ష సమావేశం నిర్వహించారు.జిల్లాలో జరిగిన 0-5 సంవత్సరముల లోపు శిశు మరణాల వివరాలు అడిగి తెలుసుకుని వాటి నియంత్రణకు తగిన చర్యలు చేపట్టాలని అధికారులను ఆదేశించారు. జిల్లాలో శిశు మరణాల నివారణకు వైద్య అధికారులు, గ్రామ స్థాయిలో ఆశా కార్యకర్తలు ఏఎన్ఎంలు ప్రజలకు అవగాహన కల్పించాలని, చిన్నపిల్లలకు ఏదైనా ఆరోగ్య సమస్యలు తలెత్తితే వెంటనే దగ్గర్లోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి తరలించాలని ఆదేశించారు.

జిల్లాలోని ఆసుపత్రులలో అన్ని రకాల ఎమర్జెన్సీ మందులు అందుబాటులో ఉంచాలని, చిన్నారుల మరణాలు జరగకుండా వైద్యం అందించాలని వైద్య విధాన పరిషత్, ఎం సి హెచ్ రామవరం వైద్యాధికారులను ఆదేశించారు. తదుపరి శిశు మరణాల సమీక్ష సమావేశానికి జిల్లాలోని వైద్య అధికారులందరూ హాజరుకావాలని ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ శిరీష, డిప్యూటీ డి ఎం హెచ్ ఓ డాక్టర్ సుకృత, డి ఐ ఓ డాక్టర్ బాలాజీనాయక్,కొత్తగూడెం సర్వజన ఆసుపత్రి ఇంచార్జ్ సూపర్డెంట్ డాక్టర్ నరసింహారావు, ఆర్ఎం ఓ లు డాక్టర్ వీరబాబు, డాక్టర్ పుష్పలత భద్రాచలం మరియు పాల్వంచ ఆసుపత్రుల, సూపర్డెంట్లు పిహెచ్సి వైద్యాధికారులు పాల్గొన్నారు.

# శ్రీ సీతారామచంద్రస్వామి తిరు కళ్యాణ మహోత్సవానికి యూనియన్ బ్యాంక్ విరాళం



సీ కే న్యూస్ భద్రాద్రి కొత్తగూడెం జిల్లా ప్రతినిధి, ( సాయి కౌశిక్),ఏప్రిల్ 04,

శ్రీ సీతారామచంద్ర స్వామి వారి శ్రీరామనవమి తిరు కళ్యాణ మహోత్సవం సందర్భంగా యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా బుధవారం 50,000/- రూపాయల విరాళాన్ని అందజేశారు. యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఖమ్మం రీజనల్ హెడ్ హనుమంత రెడ్డి దేవస్థాన కార్య నిర్వహణ అధికారి ఎల్. రమాదేవికి 50 వేల రూపాయల డీడీని అందజేశారు. ఈ కార్యక్రమంలో యూనియన్ బ్యాంక్ ఆఫ్ ఇండియా భద్రాచలం శాఖ మేనేజర్ డి పృథ్వీరాజ్, దేవస్థాన సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కొణిజర్ల, కల్లూరు మండలాల్లో ప్రసాద్ రెడ్డి ఆశీర్వాదాలు

- స్వగ్రామం నారాయణ పురంలో స్థానికులతో ముచ్చట



సికె న్యూస్ ప్రతినిధి ఖమ్మం :కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం కొణిజర్ల, కల్లూరు మండలాల్లో పర్యటించారు. తనికెళ్ళలో తుప్పతి సత్యనారాయణ కుమారుడి , అమ్మపాలెం లో కిలారు మాధవరావు, పెద్ద మునగాల లో రామ లక్ష్మణ కుమారుడి వివాహ వేడుకలకు హాజరై..దీవించారు. అమ్మపాలెం లో గరిబ్ పాష నివాసానికి వెళ్లి..తేనీరు స్వీకరించారు. రంజాన్ ఉపవాస వివరాలు తెలుసుకున్నారు. కల్లూరు మండలం చంద్రుపట్ల , రాళ్ల బంజర గ్రామాల్లో కొత్త జంటలను ఆశీర్వదించారు. నిండు నూరేళ్ళు చల్లగా ఉండాలని ఆశీర్వదించారు. అనంతరం ప్రసాద్ రెడ్డి స్వగ్రామం నారాయణ పురం లో భీమిరెడ్డి సత్యనారాయణ రెడ్డి కుమారుడి వివాహ రిసెప్షన్ కు హాజరై దీవించారు. తమ నివాసానికి వెళ్లి..స్తానికులతో ముచ్చటించి..యోగ క్షేమాలు తెలుసుకున్నారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బూత్ ఇంచార్జులకు,సమావేశం నిర్వహించును -దామచర్ల జనార్దన్



04ఏప్రిల్ సీకే న్యూస్ ఒంగోలు జిల్లా ప్రతినిధి (పెంచలయ్య )

శుక్రవారం (05.04.2024) న ఉదయం 10.00గంటలకు ఒంగోలు నగరంలోని అష్టోనా ఫంక్షన్ హాల్( సౌత్ బైపాస్) నందు ఒంగోలు నియోజకవర్గ పరిధిలోని క్లస్టర్,యూనిట్,బూత్ ఇంచార్జిలకు మరియు ఒంగోలు నగర నగర కమిటీ సభ్యులకు టీడీపీ రాష్ట్ర ఉపాధ్యక్షులు మరియు ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ, జనసేన మరియు బీజేపీ పార్టీల అభ్యర్థి శ్రీ దామచర్ల జనార్దన్ రావు అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయడం జరుగుచున్నది .ఈ సమావేశం కు ముఖ్యఅతిథిగా పార్లమెంట్ సభ్యులు శ్రీమాగుంట శ్రీనివాసులరెడ్డి పాల్గొంటారు. కావున ప్రతి ఒక్కరూ పాల్గొనవలసిందిగా మనవి ఒంగోలు నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కార్యాలయం ఒక ప్రకటనలో తెలియజేసినారు

# గూడూరు పట్టణంలో 3,4,5 సచివాలయాలలో పెన్షన్ల పంపిణీని పరిశీలించిన తెలుగుదేశం పార్టీ బృందం పెన్షనర్లు ఇబ్బంది పడకుండా పంపిణీలోని లోటుపాట్లను సరిదిద్దుకోవాలి టిడిపి రాష్ట్ర కార్యనిర్వాహక కార్యదర్శి శీలం కిరణ్ కుమార్



తిరుపతి జిల్లా గూడూరు ప్రతినిధి :పెన్షన్ల సొమ్ము, ఆసరా మరియు చేయూత నిధులు బినామీ కాంట్రాక్టర్లు కు చెల్లించి లబ్ధిదారులకు మొండి చేయి చూపి టీడీపీ పై ఫేక్ ప్రచారమా మాజీ కౌన్సిలర్ తాతపూడి ఇశ్రాయేల్ కుమార్

నేడు తెలుగుదేశం పార్టీ రాష్ట్ర ఆర్గనైజింగ్ కార్యదర్శి మరియు గూడూరు మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్లు, టిడిపి నాయకులు కలిసి 3,4,5 సచివాలయాలు సందర్శించి పెన్షన్ల పంపిణీ లోటుపాట్లను పరిశీలించి అక్కడి సిబ్బందికి పెన్షనర్లు ఇబ్బంది పడకుండా సక్రమంగా సమయానికి పెన్షనర్లు పంపిణీ చేసే విధంగా తగు చర్యలు చేపట్టాలని కోరారు.

అనంతరం పార్టీ కార్యాలయంలో పెన్షన్ల పంపిణీ పై పత్రికా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా శీలం కిరణ్ కుమార్ తదితరులు మాట్లాడుతూ మే 13 వ తేదీన జరగబోవు సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో గౌరవ వేతనం పొందుతున్న వాలంటీర్లు ప్రభుత్వ సంక్షేమ పథకాల సొమ్మును ప్రజల వద్దకు వెళ్లి ఈ రెండు నెలలు పంపిణీ చేయకూడదని హైకోర్టు ఉత్తర్వులు ఉన్నందున వాలంటీర్లు ఈ విధులలో పాల్గొనకూడదని ఎన్నికల కమిషన్ మార్చి నెల 31 వ తేదీన ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ ప్రభుత్వం ఈ విషయం పక్కదారి పట్టించి తెలుగుదేశం పార్టీ వాలంటీర్ల ద్వారా పెన్షన్లు ఇవ్వడాన్ని అడ్డుకుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వారి సాక్షి పేపర్లో మార్చి 28వ తేదీన బడ్జెట్లో డబ్బు కేటాయింపు మార్చి నెల కనుక ఆలస్యం అవుతుంది అని పెన్షన్లు ఏప్రిల్ 3వ తేదీ పంపిణీ చేస్తామని రాశారని ,కానీ 31వ తేదీ ఎన్నికల కమిషన్ ఉత్తర్వులు వచ్చాక , ఆ విషయం పక్కదారి పట్టించి రాజకీయ లబ్ధి కోసం తెలుగుదేశం పార్టీ పెన్షన్లు పంపిణీ అడ్డుకుంటుందని తప్పుడు ప్రచారం చేస్తున్నారని, వైయస్సార్ ఆసరా మరియు వైఎస్ఆర్ చేయూత బటన్ నొక్కి నెల అయిందని నేటికీ లబ్ధిదారుల అకౌంట్లో డబ్బులు జమ కాలేదని పెన్షన్ల డబ్బు ఆసరా మరియు చేయూత డబ్బు వారి బినామీ కాంట్రాక్టర్ల బిల్లులు చెల్లించేసి డబ్బులు లేక మూడో తేదీ వరకు పెన్షన్లు పంపిణీ చేయలేని ఈ అసమర్థ ప్రభుత్వం ఆ నెపాన్ని తెలుగుదేశం పార్టీ పై నెట్టి పబ్బం గడుపుకుంటుందని వారు విమర్శించారు. రోగులకు దివ్యాంగులకు ఇంటి వద్దకే పెన్షన్లు పంపిణీ చేస్తామని ఒకపక్క ఉత్తర్వులు ఇచ్చి ఇంకొకపక్క వారి నాయకులు కార్యకర్తలు చేత దివ్యాంగులను వృద్ధులను మంచాలపై వేసికొని సచివాలయాలకు మోసుకొని పోయి తెలుగుదేశం పార్టీపై సోషల్ మీడియాలో, వారి సొంత మీడియాలో తప్పుడు ప్రచారం చేస్తున్నారని వీటన్నిటిని ప్రజలు, పెన్షనర్లు గమనించాలన్నారు.

సచివాలయం సిబ్బంది పెన్షన్లు పంపిణీ చేయాలని దివ్యాంగులకు, మంచంలో ఉన్న రోగులకు మరియు వృద్ధులకు ఇంటి వద్దకే వెళ్లి పెన్షన్లు పంపిణీ చేయాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగింది. ప్రతి సచివాలయంలో ఉన్న కార్యదర్శులు అందరికీ లాగిన్ ఇచ్చి ప్రతి సచివాలయానికి సెర్ఫ్ ద్వారా ఖజానా నుండి డబ్బు జమ చేయడం జరిగిందని , ఆ డబ్బులు డ్రా చేసి లాగిన్ ఇచ్చిన సెక్రటరీలందరూ వచ్చిన పెన్షన్ దారులందరూ ఇబ్బంది పడకుండా పంపిణీ చేయాలని ప్రభుత్వం స్పష్టంగా ఆదేశాలు ఇవ్వడం జరిగిందన్నారు. కానీ కొన్ని సచివాలయాలలో అడ్మిన్ ఒక్కరే డబ్బంతా తన దగ్గరే పెట్టుకుని ఆయనే పెన్షన్లు పంపిణీ చేయడంతో పెన్షన్ ఇవ్వడం ఆలస్యం అవుతుందని ఇళ్ల వద్ద ఇవ్వాల్సిన దివ్యాంగులకు రోగులకు పెన్షన్లు ఆలస్యంగా అందడం మా దృష్టికి వచ్చిందని అందుకని మేము సచివాలయాలకు వెళ్లి ఈ విషయాలను సిబ్బంది దృష్టికి తీసుకెళ్లి ప్రశ్నించామని, ఇకమీదట సెక్రటరీలు అందరూ ఈ పెన్షన్లు పంపిణీ చేసి పెన్షన్లు ఇబ్బంది పడకుండా చేయాలని కోరామని, అలా చేయని పక్షంలో ఎలక్షన్ కమిషన్ కి, ప్రభుత్వానికి ఫిర్యాదు చేస్తామని , వాలంటీర్లు ఈ ప్రక్రియలో పాల్గొంటే ఖచ్చితంగా ఫిర్యాదు చేస్తామని తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ శీలం కిరణ్ కుమార్, మాజీ కౌన్సిలర్లు తాతపూడి ఇశ్రాయేల్ కుమార్ కస్తూరి గురవయ్య, గూడూరు నియోజకవర్గ మైనారిటీ సెల్ అధ్యక్షుడు ఎం.డి.అబ్దుల్ రహీం, తెలుగు యువత నాయకులు వేముల సునీల్, అల్లం వెంకట సాయి, అరవ పార్వతయ్య, టి.ఎన్.ఎస్.ఎఫ్ నాయకులు అసనాపురం వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# పొంగులేటి ప్రసాద్ రెడ్డి ముమ్మర పర్యటన



సికె న్యూస్ ప్రతినిధి ,ఖమ్మం/ రూరల్/తిరుమలాయపాలెం: కాంగ్రెస్ జిల్లా నాయకులు పొంగులేటి ప్రసాద్ రెడ్డి గురువారం ముమ్మరంగా పర్యటించారు. ఖమ్మం జూబ్లీక్లబ్ ఫంక్షన్ హాల్ లో వేమి శెట్టి నరేష్ కుమార్తె ఓణీ అలంకరణ వేడుకకు హాజరై దీవించారు. జిల్లా కోర్టు సమీపంలో కార్పొరేటర్ సరిపూడి సతీష్, అల్లీ పురంలో రావూరి సైదుబాబు నూతన గృహప్రవేశాలకు ప్రసాద్ రెడ్డి హాజరై.. శుభాకాంక్షలు తెలిపారు. అల్లీపురంలోనే మధ్యాహ్న భోజనం చేశారు. తిరుమలాయపాలెం మండలం పిండిప్రోలు వద్ద నూతనంగా ఏర్పాటు చేసిన సాయి మదీన పెట్రోల్ బంకును ప్రాంభించారు. ఖమ్మం రూరల్ మండలం బారుగూడెం లో కంట మహేశ్వరాలయంలో యంత్ర విగ్రహ ప్రతిష్ఠ మహోత్సవం లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. గోళ్లపాడు లో కూడా స్వామివారి విగ్రహ ప్రతిష్ట వేడుకకు హాజరయ్యారు. ఇంకా గూడూరు పాడు, జాన్ బాధ్ తండా ల్లో వివాహ వేడుకలకు హాజరై.. నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమాల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, పొంగులేటి అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# ఆరు గ్యారెంటీల పేరుతో ప్రజలను కాంగ్రెస్ దగా చేసింది...

- ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు..
- బీ.ఆర్.యస్ పార్టీని ఓడించి తప్పు చేశామనే భావన ప్రజల్లో నుండి వినిపిస్తుంది
- ప్రజలకు ఇచ్చిన హామీలు అమలు చేసే వరుకు వదిలే సమస్యే లేదు
- బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుతోనే రాష్ట ప్రజలకు మేలు
- పార్లమెంట్ సమావేశాల్లో తెలంగాణ రాష్ట్ర హక్కుల కోసం పోరాడింది ఒక్క బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలే
- ఉమ్మడి ఖమ్మం జిల్లాలో నేషనల్ హైవేస్ కోసం పోరాటం చేసి సాధించా, జిల్లాలో ఉన్న ప్రతి నేషనల్ హైవే పై నా ముద్ర ఉంది
- రైతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్
- కారు గుర్తు పై ఓటేసి పార్లమెంట్ ఎన్నికల్లో మరోసారి ఆశీర్వదించండి
- అశ్వారావుపేట లో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు
- పాల్గొన్న మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు.

అశ్వారావుపేట, ఏప్రిల్ 4సీ కే న్యూస్ :బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీ అభ్యర్థుల గెలుపుతోనే తెలంగాణ రాష్ట్ర ప్రజలకు మేలు జరుగుతుందని ఖమ్మం ఎంపీ నామ నాగేశ్వరరావు తెలిపారు. గురువారం నాడు అశ్వారావుపేట లో మండల బీ.ఆర్.యస్ పార్టీ నాయకులు, కార్యకర్తలతో జరిగిన పార్లమెంట్ ఎన్నికల సన్నాహక సమావేశం లో పాల్గొన్న ఆయన మాట్లాడుతూ లోక్ సభ సమావేశాల్లో తెలంగాణ ప్రజల హక్కుల కోసం పోరాటం చేసింది బీ.ఆర్.యస్ పార్టీ ఎంపీలే అన్నారు. రాష్ట్రం లో బీజేపీ, కాంగ్రెస్ నుండి గెలిచిన ఎంపీలు ఏ రోజు కూడా తెలంగాణ రాష్ట్రానికి రావాల్సిన నిధులు, ప్రాజెక్టుల కోసం పార్లమెంట్ లో మాట్లాడలేదని అలాంటి పార్టీలకు ఈ ఎన్నికల్లో ప్రజలు ఓటు తో తగిన గుణపాఠం చెప్పాలని కోరారు. కాంగ్రెస్ పార్టీ వాళ్లు చెప్పిన మాయ మాటలు, మోసపు మాటలు ప్రజలు నమ్మి ఏదో చేస్తారు అని కాంగ్రెస్ కి ప్రజలు ఓట్లు వేశారు గెలిచిన తరువాత ప్రజలను ఆరు గ్యారెంటీలు అమలు చేయకుండా కాంగ్రెస్ పార్టీ మోసం చేసిందని విమర్శించారు. గత వారం రోజులు గా నేను ఉమ్మడి జిల్లాలో తిరుగుతున్న చాలా ప్రాంతాల్లో వరి ,మొక్క జొన్న పంటలు సాగునీరు అందక ఎండిపోయి రైతులు పెద్ద ఎత్తున నష్టపోయారు అంతే కాకుండా కనీసం తాగడానికి కూడా నీరు లేని పరిస్థితి కొన్ని ప్రాంతాల్లో తెలంగాణ రాష్ట్ర వ్యాప్తం గా ఉందన్నారు. సుమారు గా 15 లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది. కాంగ్రెస్ వంద రోజుల పాలనలోనే రైతులు సహా అన్ని వర్గాల వారు ఇబ్బందులు పడే పరిస్థితి వచ్చిందన్నారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో ప్రజలు సంతోషంగా ఉన్నారని, తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుండేది అన్నారు. తెలంగాణ రాష్ట్రం లో కేసీఆర్ అమలు చేసిన సంక్షేమ పథకాలు భారత దేశం లోనే మరే రాష్ట్రం లో లేవన్నారు. బీ.ఆర్.యస్ ప్రభుత్వ పథకాలు ప్రతి గడపకు అందాయన్నారు. పార్లమెంట్ సాక్షిగా నేను కేంద్రాన్ని దేశం లో ఇంటింటికీ మంచినీరు ఇచ్చే రాష్ట్రం ఏది అని అడిగిన ప్రశ్నకు వారి తెలంగాణ రాష్ట్రం మాత్రమే ఇంటింటికి మంచి నీరు సరపరా చేస్తుందని తెలిపారని ఆది కేసీఆర్ వల్లే సాధ్యమైందన్నారు. అత్యధికంగా వరి ధాన్యం పండించిన రాష్ట్రం కూడా తెలంగాణ మాత్రమే అన్నారు. వ్యవసాయ రంగం లో పంట వేసిన దగ్గర నుండి పంట వచ్చే వరుకు ఏం కావాలో ఇచ్చి రైతన్నలకు అండగా నిలిచిన ఏకైక నాయకుడు కేసీఆర్ అన్నారు. అలానే బడుగు, బలహీన వర్గాల గురించి కూడా ఆలోచించి ఎన్నో సంక్షేమ పథకాలు అందించారని తెలిపారు. కేసీఆర్ పాలన పదేళ్ల లో మనం చేసిన అభివృద్ధి పనులు, ఇచ్చిన సంక్షేమ పథకాలను ప్రజలకు ఇంటింటికి పార్టీ నాయకులు వెళ్లి వివరించాలని, అలానే కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం వచ్చిన తరువాత వారు ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేసిన విధానం ప్రజలకు తెలియజేయాలని పిలుపునిచ్చారు. బీ.ఆర్.యస్ పార్టీని ఓడించి తప్పు చేశామనే భావన ప్రజల్లో వినిపిస్తుందని తెలిపారు. ఉమ్మడి ఖమ్మం జిల్లాలో గతం లో ఒక్క నేషనల్ హైవే కూడా ఉండేది కాదని నేను మొదటి సారి ఎంపీగా గెలిచిన తరువాత కేంద్రం పై పోరాడి జిల్లాలో ఉన్న రోడ్లను నేషనల్ హైవేలగా మార్చడం జరిగిందన్నారు. ప్రజలు ఇచ్చిన అవకాశం తో జిల్లాకు హైవే రోడ్లు కావాలని ,రైల్వే లైన్లు కావాలని కేంద్రం పై పోరాడి తీసుకురావడం జరిగిందని, అలానే భద్రాచలం నుండి కొవ్వూరు వరుకు రైల్వే లైన్ కోసం 120కి పైగా లేఖలు రాయడం తో పాటుగా కేంద్ర మంత్రులను కలిసి మంజూరు చేపించడం జరిగిందని గుర్తు చేశారు. అశ్వారావుపేట నియోజకవర్గ ప్రజలు గత లోక్ సభ ఎన్నికల్లో అత్యధిక మెజారిటీ ఇచ్చారని మరోసారి ఆశీర్వదించి కారు గుర్తుకు ఓటేసి గెలిపించాలని ప్రజలను ఆయన కోరారు.ఈ సమావేశం లో మాజీ ఎమ్మెల్యేలు మెచ్చా నాగేశ్వరరావు, తాటి వెంకటేశ్వర్లు, ఎంపీపీ జల్లిపల్లి శ్రీరామమూర్తి, జడ్పిటిసి చిన్నంశెట్టి వరలక్ష్మి, వైస్ ఎంపీపీ ఫణీంద్ర, జిల్లా పార్టీ అధికార ప్రతినిధి ప్రకాశరావు, జడ్పిటిసి ములకలపల్లి సున్నం నాగమణి, దిశ కమిటీ సభ్యులు గారపాటి సూర్యనారాయణ, వగ్గేల పూజ, బీఆర్ఎస్ పార్టీ కార్యదర్శి వెంకన్న బాబు, టౌన్ పార్టీ అధ్యక్షులు సంపూర్ణ, సీనియర్ నాయకులు రమణారావు, కాసాని చంద్రమోహన్, మాజీ సర్పంచ్ రాజశేఖర్, జ్యోష్టన, మాజీ జడ్పిటిసి అంకిత మల్లికార్జునరావు, మాజీ ఎంపీటీసీ మారుతి లలిత, మాజీ ఎంపీటీసీ వగ్గేల అనుసూర్య, చిప్పనపల్లి శ్రీను, సోమాని శ్రీను, మోహన్, ఆరేపల్లి గోవింద్, రమేష్, శివ, వెంకట్ సహ పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్లమెంటు ఎన్నికల్లో మన సత్తా చూపిద్దాం..

**మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే..**

**కాస్తంత సంయమనం పాటించండి**

**కష్టకాలంలో పార్టీని వదిలి వెళ్లిన వాళ్లు ముక్కునేలకు రాసినా పార్టీలోకి రానివ్వం..**

**కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ సన్నాహక సమావేశంలో ఎంపీ నామ నాగేశ్వరరావు**

**నామ పర్యటనకు అశ్వారావుపేట, కొత్తగూడెంలో అనూహ్య స్పందన**

కొత్తగూడె ం, ఏప్రిల్ 4సీ కే న్యూస్ :ఎవరేమి అనుకు న్నా మళ్లీ వచ్చేది మన ప్రభుత్వమే. .కాస్తంత సంయమనం పాటించండి..ప్రస్తుత పార్లమెంటు ఎన్నికల్లో ఐక్యంగా కృషిచేసి ఖమ్మం ఎంపీ సీటు గెలుద్దాం..మన సత్తా ఏంటో చూపిద్దాం.. అధికారంలో ఉన్నప్పుడు పదవులు అనుభవించి, కష్టకాలంలో పార్టీని వీడిన వారు మళ్లీ మన పార్టీలోకి వస్తామంటే వాళ్లు ముక్కు నేలకు రాసినా పార్టీలోకి రానివ్వబోమని బీఆర్ఎస్ లోక్‌సభ పక్షనేత, ప్రస్తుత ఖమ్మం బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి నామ నాగేశ్వరరావు స్పష్టం చేశారు. తప్పకుండా మళ్లీ మన ప్రభుత్వం అధికారంలోకి వస్తుందని నామ జోస్యం చెప్పారు. కొత్తగూడెం నియోజకవర్గ బీఆర్ఎస్ పార్లమెంటు ఎన్నికల సన్నాహక సమావేశం గురువారం జరిగింది. ఈ కార్యక్రమానికి విచ్చేసిన ఎంపీ నామ నాగేశ్వరరావు మాట్లాడుతూ...గడిచిన పార్లమెంటు ఎన్నికల్లో ఖమ్మం జిల్లాలో ఎవరికీ రానంత మెజారిటీతో గెలిపించిన మిమ్మల్ని మర్చిపోననీ, మీకు సేవ చేసే అవకాశం మరోసారి కల్పించాలని ఎంపీ అభ్యర్థి నామ పిలుపునిచ్చారు.

**సంక్షేమ పథకాల్లో దేశంలో తెలంగాణదే అగ్రస్థానం..**

భారతదేశంలో మరే రాష్ట్రంలోనూ లేని విధంగా అభివృద్ధి, సంక్షేమ పథకాలు అమలుచేశామని గుర్తుచేశారు. కానీ గడిచిన ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ చేసిన అలవికాని హామీలకు ప్రజలు నమ్మారని గుర్తుచేశారు. బీఆర్ఎస్ పార్టీ భద్రాద్రి జిల్లాలో చాలా బలంగా ఉందన్నారు. కానీ కొన్ని అనివార్య కారణాల వల్ల గత అసెంబ్లీ ఎన్నికల్లో విభిన్నమైన తీర్పును చవిచూశామన్నారు. ప్రజలు అభివృద్ధిని, సంక్షేమాన్ని కండ్లారా చూసి కూడా ప్రజలకు కొన్ని కోర్కెలు, ఆశలు ఉంటాయని వాటి ఫలితంగానే మనం అనూహ్య తీర్పును ఎదుర్కొన్నామని అన్నారు. తొలిసారి తాను ఎంపీగా గెలిచినప్పుడు పార్లమెంటు నియోజకవర్గంలో జిల్లాలోని వాస్తవ పరిస్థితులు ఏంటన్నది, గత ఎంపీలు ఖమ్మం తరపున గెలిచి పార్లమెంటులో ఏం చర్చించారో అనే అంశాలపై రికార్డులు తీసి చూశానన్నారు. ఒక్కరు కూడా ఖమ్మం పార్లమెంటు నియోజకవర్గ సమస్యలపై చర్చించిన దాఖలాలు లేవన్నారు. భద్రాచలం కొవ్వూరు రైల్వేల్కైన్‌ను తాను మొదటి సారి ఎంపీగా గెలిచినప్పుడు అనేక రకాలుగా పోరాడి సాధించి పెట్టానని అన్నారు. తాను రాజకీయాల్లోకి వచ్చిందే ప్రజలకు సేవ చేయాలనీ, జిల్లాను అభివృద్ధి చేయాలనే తప్ప మరేదీ కాదన్నారు. కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటానని హామీ ఇచ్చారు. ఓట్లేసి గెలిచిన తరువాత కంటికి కనపడకుండా వెళ్లే వారు కాదు నిత్యం మీతో ఉండే తనను గెలిపించాలని కోరారు.

సమావేశం లో మాజీ మంత్రి వనమా వెంకటేశ్వరరావు, కాపు సీతామహాలక్ష్మీ, వేల్పుల దామోదర్, జేవీస్ చౌదరి, ఎంపీపీ భూక్య సోని, ఎంపీపీ బధావత్ శాంతి, మోరే భాస్కర్, బత్తుల వీరయ్య, కొట్టి వెంకటేశ్వర్లు, తులసి రెడ్డి, కొల్లు పద్మ, అనుదీప్, సింధు తపస్వి, మున్సిపల్ కౌన్సిలర్లు అంబుల వేణు, బండి నరసింహ, పరమేష్ యాదవ్, కో ఆప్షన్ సభ్యులు యాకుబ్, ఉద్యమకారులు తొగరు రాజశేఖర్, రాజేంద్ర ప్రసాద్, శ్రీకాంత్ యాదవ్ సహ పలువురు ప్రజా ప్రతినిధులు, మాజీ సర్పంచ్ లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు